www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
శుక్రవారం
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

రంగారెడ్డి। 06, డిసెంబర్ 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 6 సంచిక: 187, పేజీలు: 12, వెల: రూ.5/-



## గోపాలకృష్ణ రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 05:** ఆదిలాబాద్ పట్టణంలో అతి పురాతనమైన శ్రీ గోపాలకృష్ణ రథోత్సవాన్ని గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ముందుగా మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి వేదమంత్రోచ్ఛరణల నడుమ రథానికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు మంగళ హారతులతో శోభాయాత్ర నిర్వహించారు. చుట్టుపక్కల పల్లెలు, పట్టణంతో పాటు మహారాష్ట్ర నుంచి భారిగా తరలివచ్చిన భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ గోపాలకృష్ణ మఠానికి ఎంతో విశిష్టత ఉందని పేర్కొన్నారు. 15 రోజులపాటు జరిగే జాతరను హిందూ బంధువులందరూ విజయవంతం చేయాలని కోరారు.



## హైదరాబాద్ కలెక్టరేట్‌లో టుబీకే ఇండ్ల పట్టాలను పంపిణీ చేసిన మంత్రులు పొన్నం, పొంగులేటి

- నగరంలోని 81 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ
- ఎల్ బి నగర్ నియోజక వర్గంలోని కమలా నగర్ 44, ఎల్ బి నగర్ బస్తీ లో 37 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 5:** గురువారం హైదరాబాద్ కలెక్టరేట్ లో 2 బీకే ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు,కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ కార్పొరేటర్లు ,ఇతర ముఖ్య నేతలు. అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 81 కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ .పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా పొన్నం. పొంగులేటిలు మాట్లాడుతూ గతంలో ఎల్ బి నగర్ నియోజక వర్గంలోని కమలానగర్ లో 44 కుటుంబాలకు డబుల్ బెడ్రూం పట్టాలు ఇస్తున్నామనీ అలాగే ఎల్ బి నగర్ బస్తీ లో 37 మందికి డబుల్ బెడ్రూం ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి లు కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం ప్రారంభిస్తున్నమన్నారు, ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం లబ్ధిదారులకు తప్ప ఇతరులకు ఎవరికీ అవకాశం లేకుండా కఠినంగా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేయాలనిభావిస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న స్లమ్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల సంఖ్య ను పెంచేలా ప్రభుత్వం తరుపున ప్రత్యేక ప్రాధాన్యత కల్పించనున్నట్లు మంత్రులు ప్రకటించారు. హైదరాబాద్ కలెక్టరేట్ ,జీహెచ్ ఎంసీ కలిపి సమన్వయంతో అనేక సంస్కరణలు తీసుకుంటున్నామన్నారు,ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు 9 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రజల అందరి ఆశీర్వాదంతో తెలంగాణ లో ప్రజా పాలన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని మంత్రులు ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 5వందలకు గ్యాస్

మిగతా..2లో

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం

**ముంబై, డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్):** ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ..

మిగతా..2లో



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: గవర్నర్

- ఇందిరా మహిళా శక్తి బజార్ కార్య క్రమంలో పాల్గొన్న ఎరాష్ట్ర సిఎం, డిప్యూటీ సీఎంలు
- భారీగా పాల్గొన్న మహిళలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 5:** మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని రాష్ట్ర గవర్నర్ జిస్టుదేవ్ వర్మ అన్నారు, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు
హైదరాబాద్ శిల్పరామంలో గురువారం జరిగిన ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కార్య క్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తదితరులు, తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం లక్ష్యం. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 65 లక్షల మంది ఉన్న డ్వాక్రా మహిళా సభ్యులను కోటి వరకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని సీఎం తెలిపారు. మహిళలను మహాలక్ష్మిగా ప్రజా ప్రభుత్వం గౌరవిస్తున్నదన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలు సాధికారత సాధించే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక ప్రణాళికలు తీసుకొని ముందుకు వెళుతున్నదని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

మిగతా..2లో

## ఘనంగా ముగింపు వేడుకలు

- 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్లో నిర్వహణ
- 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ.. లక్ష మందితో సభ
- కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశం
- విజయోత్సవాలపై అధికారులతో సమీక్ష

**వెలుతురు హైదరాబాద్ డిసెంబర్ 05:** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ నగరంలో ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. వేడుకల ఏర్పాట్లపై బుధవారం ఆమె సచివాలయంలో



సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చివరి మూడు రోజుల్లో మ్యూజికల్ నైట్తో పాటు నగరంలోని ప్రముఖ హోటళ్లు, డ్వాక్రా సంఘాలు, రెస్టారెంట్లు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో 120 స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

మిగతా..2లో

# మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్

- హరీష్‌తో పాటు కౌశిక్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలింపు
- ఇది ప్రజాస్వామ్య పాలన కాదు..
- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన..!
- ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు
- ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..?
- మా నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం..
- తక్షణం విడుదల చేయాలి
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్,డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకుని గచ్చిబౌలికి తరలించారు. హరీష్ రావును ఎందుకు అదుపులోకి తీసుకున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హరీష్‌రావుపై కేసు నమోదైంది. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు వాహనంలోకి ఎక్కే ముందు హరీష్ రావు తీవ్రంగా నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.




ప్రతిఘటించారు. బంజారాహిల్స్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకుంటున్నారు. హ?రీశ్ రావుతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు హరీశ్ రావు అరెస్ట్ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఇంటిని పోలీసులు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది.

మిగతా..2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆగ్రహం

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:** కులగణనలో పాల్గొనని వాళ్లను సామాజిక బహిష్కరణ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యనించడం హాస్యాస్పదం రేవంత్ రెడ్డికి సామాజిక బహిష్కరణ పదానికి అర్థం తెలిసి మాట్లాడారా తెలియక మాట్లాడారా? ముఖ్యమంత్రి బాధ్యాతారాహిత్యంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు ముఖ్యమంత్రి



వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం సమాజంలో అల్లకల్లోలం సృష్టించాలని కాంగ్రెస్ భావిస్తుందా ముఖ్యమంత్రి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం..
రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో ఏకం చేస్తానంటే.. రేవంత్ రెడ్డి సామాజిక బహిష్కరణ అంటున్నారు
ప్రధాని, కిషన్ రెడ్డి, గుజరాత్ పై చేస్తున్న రేవంత్ రెడ్డి విమర్శలు సరైనవి కావు. గుజరాత్, కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలపై బహిరంగ చర్చకు సిద్ధం.. రేవంత్ రెడ్డి మాట్లాడే భాషను మార్చుకోవాలి.. తెలంగాణ భాష పరువు తీసేలా రేవంత్ రెడ్డి మాట్లుడుతున్నారు.



## కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

- ఆనాడు రేవంత్ రెడ్డిని చిన్న కేసులో అరెస్ట్ చేశారు
- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదు
- మంత్రి కొండా సురేఖ ఆగ్రహం

**హైదరాబాద్,డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్):** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న డ్రోన్ కేసులో కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్

మిగతా..2లో

## హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చేందుకు స్క్రాప్ పాలసీ

- రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు
- ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశాం
- రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది
- నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది
- మహాలక్ష్మి పథకంతో నష్టాల నుంచి గట్టెక్కిన ఆర్టీసీ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్):** మహాలక్ష్మి పథకం అమలుతో రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థను నష్టాల నుంచి గట్టెక్కించామని ముఖ్యమంత్రి

మిగతా..2లో






## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..
- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్,డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్):** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు

మిగతా..2లో



## టీజి పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా వెంకటేశం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 5:** రాష్ట్రంలో ఉదోగ్య పరీక్షలన్నీ షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని రాష్ట్ర టిజి పీఎస్సీ నూతన చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు, ఆయన గురువారం నాడు టీజీపీఎస్సీ

మిగతా..2లో



ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 05: ఆదిలాబాద్ జిల్లాలోని ఓక్లే స్కూల్‌లో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్

## కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

**మొదటిపేజీ తరువాయి..**

కార్యకర్తలు గుర్తుకువస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గంధపు చెక్కల వ్యాపారి అంటూ ఒక బీఆర్ఎస్ నాయకుడు అగౌరవంగా మాట్లాడారని మండిపడ్డారు. కోమటిరెడ్డి సోదరుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: గవర్నర్

**మొదటిపేజీ తరువాయి..**

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు సాధికారత కల్పించాలని నిర్ణయించి ఆదాయ వనరులు పెంచుకోవడానికి ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామనీ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు,

## హైదరాబాద్ కలెక్టరేట్‌లో టుబీకే ఇండ్ల పట్టాలను పంపిణీ చేసిన మంత్రులు పొన్నం, పొంగులేటి

**మొదటిపేజీ తరువాయి..**

అందిస్తున్నామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని మంత్రులు పొన్నం ప్రభాకర్. పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తెలిపారు, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారు తెలిపారు.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

**మొదటిపేజీ తరువాయి..**

అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువురు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు బీజేపీ-శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్దతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

## సౌదీలో డ్రగ్స్ కేసులో భారతీయుడికి మరణశిక్ష

**మీరట్, డిసెంబర్ 5(వెలుతురు న్యూస్):** మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణల కేసులో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఒక యువకుడికి సౌదీ అరేబియా కోర్టు మరణ శిక్ష విధించింది. యూపీలోని మీరట్ జిల్లాలో ఉన్న ముండాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచౌటి గ్రామానికి చెందిన మహ్మద్ జైద్ (36)కు సౌదీ అరేబియా కోర్టు మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలపై మరణశిక్ష విధించింది. డ్రగ్స్ కేసులో 2023 జనవరి 15 నుంచి జైద్ జెడ్డా సెంట్రల్ జైలులో మగ్గుతున్నాడు. సౌదీలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. ముండాలి పోలీసులు మంగళవారం రాచౌటి గ్రామంలోని జైద్ కుటుంబ సభ్యులకు ఈ సమాచారం అందించారు. దాంతో, అతని కుటుంబ సభ్యులు షాక్ కు గురయ్యారు. జైద్ తరఫున అతడి కుటుంబ సభ్యులు వాదించాలనుకుంటే, వారు సౌదీ అరేబియా అంతర్గత మంత్రిత్వ శాఖను, సంబంధిత కోర్టును సంప్రదించవచ్చని ఆ నోటీసులో పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలు ఎదుర్కొంటున్న జైద్ 2023 జనవరి 15 నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా సెంట్రల్ జైలులో ఉన్నాడని నోటీసులో పేర్కొన్నారు. మక్కాలోని క్రిమినల్ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. అక్కడ జైద్ కు మరణశిక్ష విధించారు. జైద్ 2018లో సౌదీ అరేబియా వెళ్లి ఓ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడని జైద్ తమ్ముడు మహ్మద్ సాద్ తెలిపారు. సౌదీలో తన సోదరుడు ప్రమాదానికి గురయ్యాడని, ఆ క్రమంలో అతడికి ఆహారం, ఇతర రోజువారీ అవసరాలు తీర్చినందుకు బదులుగా స్థానిక పోలీసు ఒకరు తన సోదరుడిని డ్రైవర్ గా వాడుకుంటున్నాడని మహ్మద్ సాద్ ఆరోపించాడు. భారత్ కు తిరిగి వెళ్తానని తన సోదరుడు పట్టుబట్టడంతో అతడిని తప్పుడు కేసుల్లో ఇరికించారని సాద్ చెప్పారు.

## బంజారాహిల్స్ పీఎస్ ఎదుట మాజీ మంత్రి ఎర్రబెల్లి ధర్నా

**హైదరాబాద్,డిసెంబర్ 5 (వెలుతురున్యూస్):** బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. బంజారాహిల్స్ పోలీసులు పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. స్టేషన్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కలిసేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు నేతలు పోలీసులు అడ్డుకున్నారు. అయితే, పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. అరెస్టుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని.. కోర్టుకు పంపకుండా సమయాన్ని విచారణ పేరుతో వృథా చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎమ్మెల్యేను కలువకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.

# మాజీ మంత్రి హరీష్‌రావు అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి..**

ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు.

నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాగా ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్



రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు – కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చేందుకు స్క్రాప్ పాలసీ

**మొదటిపేజీ తరువాయి..**

రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటివరకు 115 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని వివరించారు. ప్రజాపాలన విజయోత్స వాల్లో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆర్టీసీ, రవాణశాఖ స్టాళ్లను పరిశీలించారు. రవాణాశాఖ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి, రవాణాశాఖ, ఆర్టీసీ విజయాలపై కరపత్రం విడుదల చేశారు. 54 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.

ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలిచ్చామని ఒక్కటి తగ్గినట్లు నిరూపించినా క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని మాజీ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో మెట్రో నగరాలన్నీ కాలుష్యకాసారంతో సతమతమవుతున్న వేళ హైదరాబాద్ ఆ ఊబిలో చిక్కుకోవద్దనే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు.

రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది. వాళ్ల హక్కులను, ఆకాంక్షలను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆనాడు 6 గ్యారంటీలకు ఆర్టీసీ కార్మికులు తమ బాధ్యతను నెరవేర్చారు. అందుకే ఈనాడు ఈ ప్రభుత్వం విజయం సాధించింది. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది. నగరం నిర్మానుష్యంగా మారకుండా ఉండేందుకే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీకి మంచిరోజులు వచ్చాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మూసీ ప్రక్షాళన జరగాలంటే ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 115.76 కోట్ల మంది



ట్రాఫిక్ నిబంధనలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆర్టీసీ, రవాణా సిబ్బంది సమస్యల ప్రయాణించారని తెలిపారు. దీంతో సుమారు రూ.3 వేల 902 కోట్లు ఆదా అయిందని వెల్లడించారు.

# కేంద్ర సాయుధ బలగాల్లో భారీగా ఉద్యోగ ఖాళీలు


**సీఏపీఎఫ్ బలగాల్లో లక్షకుపైగా ఉద్యోగాలు**

**యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ ద్వారా నియామకాలు**

**ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు సత్వర చర్యలు**

**రాజ్యసభలో కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ వెల్లడి**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్):** కేంద్ర సాయుధ బలగాలు, అస్సాం రైఫిల్స్ లో లక్షకు పైనే ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. గత ఐదేళ్లలో దాదాపు 71,231 పోస్టులు భర్తీ చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో బుధవారం వెల్లడించారు. ఖాళీగా ఉన్న సీఏపీఎఫ్, ఏఆర్ ఉద్యోగాల్లో చాలా వరకు పదవీ విరమణ, రాజీనామాలు, పదోన్నతులు, మరణాలు, కొత్త బెటాలియన్ ఏర్పాటు, కొత్త పోస్టులను సృష్టించడం వంటి వాటివల్ల ఏర్పడినట్లు తెలిపారు. విభాగాల వారీగా ఖాళీలు పరిశీలిస్తే.. అక్టోబర్ 30 నాటికి సీఏపీఎఫ్, ఏఆర్‌లో మొత్తంగా 1,00,204 పోస్టులు ఖాళీగా ఉన్నాయి . అందులో అత్యధికంగా సీఆర్‌పీఎఫ్‌లో 33,730 పోస్టులు, సీఐఎస్ఎఫ్‌లో 31,782 పోస్టులు, బీఎస్ఎఫ్‌లో 12,808 పోస్టులు, ఐటీబీపీలో 9,861 పోస్టులు, ఎస్ఎస్‌బీలో 8,646 పోస్టులు, అస్సాం రైఫిల్స్‌లో 3377 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ ద్వారా ఈ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు మంత్రిత్వశాఖ చర్యలు



తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు వైద్య పరీక్షలకు సంబంధించి సమయాన్ని తగ్గించడం, కానిస్టేబుల్ జీడీ కోసం షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థుల కటాఫ్ మార్కులను తగ్గించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇక కేంద్ర సాయుధ బలగాల్లో పనిచేసే సిబ్బంది శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఏపీఎఫ్ సిబ్బందికి ఏడాదిలో 100 రోజులు వారంతా కుటుంబంతో గడిపేలా మంత్రిత్వశాఖ కృషిచేస్తోందని తెలిపారు. 2020 నుంచి 2024 అక్టోబర్ వరకు 42,797 మంది సీఏపీఎఫ్, ఏఆర్ సిబ్బంది 100 రోజుల సెలవులు వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

**ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్**

**శ్రీహరికోట, డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్):**

పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. ప్రోబా-3 శాటిలైట్లతో.. ఇక సూర్యుడి సీక్రెట్స్ తెలిసిపోనున్నాయివాస్తవానికి డిసెంబర్ 4 సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని ఆ మర్నాటికి వాయిదా వేశారు. తిరిగి డిసెంబర్5న సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించింది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో



రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్

**హైదరాబాద్,డిసెంబర్ 5 (వెలుతురు):**

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్య



కార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఉట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాట తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.



## భారతదేశంలో పరిశ్రమలకు
# అనుకూల వాతావరణం...

### రష్యా అధ్యక్షుడు పుతిన్

### వారి విధానాలు 'ఇండియా ఫస్ట్'... మేక్ ఇన్ ఇండియాకూ ప్రశంసలు

**వెలుతురు పీఐబీ, హైదరాబాద్ 05. డిసెంబర్ 24:**
చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి దిశగా "అనుకూల వాతావరణం" కల్పిస్తున్న భారత ప్రభుత్వాన్నీ, నాయకత్వాన్నీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో "మేకిన్ ఇండియా" సహా ప్రభుత్వం అనేక ఆర్థిక పురోభివృద్ధి పథకాలను చేపడుతోందని ఆయన వెల్లడించారు.

మాస్కోలో బుధవారం జరిగిన 'వీటీబీ పెట్టుబడుల వేదిక'లో పుతిన్ ప్రసంగిస్తూ.. రష్యా 'దిగుమతి ప్రత్యామ్నాయాల పథకం', భారత్ 'మేకిన్ ఇండియా' పథకాల సారూప్యతను ప్రస్తావించారు. దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్న నాయకత్వ వైఖరిని విశ్లేషిస్తూ, భారత్ లో ఉత్పత్తుల తయారీకి రష్యా సిద్ధంగా ఉందని ప్రకటించారు.

"మేకిన్ ఇండియా పేరిట ప్రధాని మోదీ ఇటువంటి పథకాన్నే అమలు చేస్తున్నారు. భారత్ లో ఉత్పత్తులను తయారు చేసేందుకు మేం సిద్ధం... భారత ప్రభుత్వం, ప్రభుత్వ నాయకత్వం దేశంలో పరిశ్రమ అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. విధానపరంగా దేశ ప్రయోజనాలకు ప్రథమ ప్రాధాన్యం (ఇండియా ఫస్ట్) ఇవ్వడం వల్లనే అది సాధ్యపడింది. భారత్ లో పెట్టుబడులు లాభాలను అందిస్తాయని భావిస్తున్నాం" అని రష్యా అధ్యక్షుడు వెల్లడించారు.

## సంధ్య థియేటర్‌లో జరిగిన సంఘటన
# పూర్తిగా నిర్వాహకుల వైఫల్యం...

### - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
హైదరాబాద్ నగరంలోని సంధ్య థియేటర్ లో జరిగిన సంఘటన పూర్తిగా నిర్వాహకుల వైఫల్యం.
చనిపోయిన ఆ మహిళ ప్రాణాలకు భాద్యులెవరు. ఆ కుటుంబానికి భరోసా ఎవ్వరు.
ఒక మహిళ తొక్కిసలాటలో చనిపోయిందంటే అది పూర్తిగా నిర్వాహకులు బాధ్యతరాహిత్యమే. వారిపై ఐపీసీ సెక్షన్ 302 బుక్ చేయాలే. సినిమా ప్రమోషన్ చేసుకునే వ్యాపారాలపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై ఉండదా. ప్రపంచ నగరంగా పేరొందుతున్న హైదరాబాద్ నగరానికి ఈ సంఘటన ఒక మచ్చ కాదా. ప్రజలు తొక్కిసలాటలో చనిపోతుంటే ప్రభుత్వ యంత్రాంగం నిద్రపోతుందా. మళ్ళి ఇటువంటి సంఘటనలు జరుగకుండా బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. బాధిత మహిళ కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం....

# హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా అనీష్ గంగపుత్ర


**హైదరాబాద్, వెలుతురు డిసెంబర్ 05:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో గ్రేటర్ హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా అనీష్ గంగపుత్ర, మరియు హిమాయత్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అఖిల్ హైమద్, హిమాయత్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షులుగా అభిషేక్ రెడ్డి విజయం సాధించారు, గురువారం రోజున ఉదయం ఖైరతాబాద్ శాసనసభ్యులు గౌరవనీయులు దానం నాగేందర్‌ని మరియు టీపీసీసీ ఖైరతాబాద్



అధ్యక్షులు రోన్ రెడ్డి గారిని, మరియు కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారిని కలిసి వారి యొక్క ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఉద్దేశించి మాట్లాడుతూ హిమాయత్ నగర్ డివిజన్లో మరియు ఖైరతాబాద్ అసెంబ్లీలో యువతను ఉత్తేజపరుస్తూ పార్టీలో చైతన్యంగా ఉంటూ ప్రభుత్వ పథకాలలో యువతను భాగస్వాములుగా చేస్తూ పార్టీని అభివృద్ధి చేయడానికి మీ వంతు కృషి చేయాలని వారికి చెప్పడం జరిగింది హిమైత్ నగర్ డివిజన్లో మహాలక్ష్మి రామన్ గౌడ్ గారితో కలిసి ఉత్సాహంగా పనిచేయాలని పార్టీ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేయాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ జి రామన్ గౌడ్ గారు, జాకీ హుస్సేన్, శివకుమార్, ప్రభాకర్ గౌడ్, సర్ఫరాజ్, చందు, శ్యామ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఓబీసీలకు జరుగుతున్న అన్యాయాలపై
# ఢిల్లీలో గళమెత్తిన బీసీ నేత లింగంగౌడ్

### ఓబీసీలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి : జాజుల లింగం గౌడ్




**న్యూఢిల్లీ, వెలుతురు డిసెంబర్ 05:**
రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేయాలని, జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వే షన్లు పెంచాలని కోరుతూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఢిల్లీకి బయలు దేరి వెళ్ళడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య దర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రకులాల వారికి (ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉన్నవారికి) ఉద్యోగాలు వచ్చాయని అగ్రకులాల జనాభా ఆరు శాతం ఉంటే వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని, కానీ దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభా 50% పైగా ఉంటుందని రిజర్వేషన్ల శాతం మాత్రం 27 శాతం మాత్రమే కనుక ఓబీసీలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని జాజుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ విక్రం బాలగోని బాలరాజు, ఐలి వెంకన్న కుల్కచర్ల శ్రీనివాస్,కుందారం గణేశ చారి ఈడిగ శ్రీనివాస్ నరసింహ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నేతలు

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో చేరిక మాజీ ఎంపీ సోయం బాబు రావ్, మాజీ ఎంఎల్ ఏ ఆత్రం సక్కులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 5:**
గురువారం నాడు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ సమక్షంలో బిజెపి నేత,మాజీ ఎంపీ సోయం బాబురావ్. బిఆర్ ఎస్ పార్టీ నేత,మాజీ ఎంఎల్ ఏ ఆత్రం సక్కు లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాగా వీరు ఇరువురు నేతలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నాయకులు కావడంతో కాంగ్రెస్ పార్టీ ఆజిల్లా లో మరింతగా బలోపేతం అవుతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు.వారికి శాలువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను చూసి చాలా మంది నాయకులు పార్టీ లోకి వచ్చేందు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూస్తే తెలంగాణ ఇతర పార్టీలు ఉంటాయ అన్న ప్రశ్నకు వస్తుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా సందర్భంలో నేడు రాష్ట్రంలో ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూముల ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిం



దన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ సి బల్మూరు వెంకట్. మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతారావు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,







## చంచల్‌గూడ జైలులో మై నేషన్ గ్యాస్ స్టేషన్‌ను
# ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 5:**
హైదరాబాద్ నగరంలోని చంచల్ గూడ జైలు ఆవరణలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మై నేషన్ గ్యాస్ స్టేషన్ ను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు,ఇప్పటికే జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఉన్న పెట్రోల్ బంక్ కు అదనంగా మరో ఇండియన్ ఆయిల్ నూతన పెట్రోల్ బంక్ ను మంత్రి ప్రభాకర్ ప్రారంభించారు. ఈ పెట్రోల్ బంక్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్త, ఇండియల్ ఆయిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మరో నూతన పెట్రోల్ బంక్ ప్రారంభించడం అభినందనీయమన్నారు,

పెట్రోల్‌బంక్‌లో పరివర్తన కలిగిన ఖైదీల చేత నిర్వహిస్తున్నామన్నారు. అన్ని శాఖలసమన్వయం ద్వారా పనుల నిర్వహణలను చేస్కోవాలని మంత్రి ప్రభాకర్ సూచించారు, అలాగే చంచల్ గూడ సెంట్రల్ జైల్లో సికా పెరేడ్ గ్రౌండ్ లో జైల్ ట్రైనీ వార్డర్స్ దిక్షాంత్ పెరేడ్ కార్యక్రమంను నిర్వహించారు, ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దిక్షాంత్ పెరేడ్ లో శిక్షణ పొందిన జైల్ వార్డర్స్ నుండి గౌరవ వందనం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వీకరించారు,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉద్యోగ నియామకాల్లో జైళ్ల శాఖ లో 92 మంది జైల్ వార్డర్స్ (ఇందులో 84 మంది పురుష 8 మహిళలు) సికా హైదరాబాద్ లో శిక్షణ పొందుతున్నారు ,అండమాన్ నికోబార్ కి చెందిన జైల్ వార్డర్స్ కూడా సికా లో బేసిక్ ఇండక్షన్ లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు,

శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జైల్ వార్డర్స్ కి మెడల్స్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా ,



హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్త ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నగా పాసింగ్ ఔట్ పెరేడ్ తీసుకుంటున్న జైల్ వార్డర్స్‌కి డిప్యూటీ వార్డర్స్‌లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

జైళ్ల శాఖ అనగానే ఖైదీలు అని ఊహించుకుంటాం.జైలు అంటే ఖైదీలు శిక్ష వేయడం కాదు వారిలో పరివర్తన తీసుకొస్తూ వాళ్ళలో నైపుణ్యాలు మెరుగుపరుస్తు జైళ్ల శాఖ పని చేస్తుందని మంత్రి ప్రభాకర్ అన్నారు,మీరు దేశ రక్షణలో బాధ్యత గల మీరు శిక్షణ పొంది ప్రతిజ్ఞ చేసిన విధంగా సమాజంలో మీరు చేసే పని సమయ పాలన ఉద్యోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు,ఇటీవల 249 మంది ఖైదీలను సత్ప్రవర్తన గల ఖైదీలను విడుదల చేసినట్లుగా తెలిపారు.వారికి శిక్ష వేయడం కాదు శిక్షణ ద్వారా వాటిని పరివర్తన గల ఖైదీలుగా మారుస్తుందన్నారు,

ప్రొఫెషనల్ ఖైదీల పై కఠినంగా ఉంటూనే వాళ్ళలో మార్పు తీసుకురావాలని సూచించారు,

ఖైదీలు వృత్తిలో నైపుణ్యాలు సాధించి జైళ్ల శాఖ 29 పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసినట్లుగా ప్రభాకర్ తెలిపారు,

అందులో ఖైదీలు పని చేస్తు ఆర్థికంగా ముందుడగు వేస్తున్నారని ఖైదీలు వివిధ వృత్తుల్లో నైపుణ్యం సాధించి వారు తయారు చేసిన వస్తువులను స్టాల్‌లలో అమ్ముకొని వారికి ఆర్థికంగా ఉపయోగపడుతుందని మంత్రి ప్రభాకర్ తెలిపారు, ఈ 4న పెద్దపల్లి సభలో గ్రూప్ 4 ఉద్యోగులకు నియామక పత్రాలు అందించడం జరుగిందని మంత్రి పేర్కొన్నారు,ఏడాది కాలంలో 55 వేల ఉద్యోగాలను నియామకం చేయడం జరిగిందన్నారు. పార్లమెంటు సభ్యుడుగా తెలంగాణ కోసం కొట్లడినం.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నమన్నారు,

జైళ్ల శాఖ మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

శిక్షణ పొందిన జైళ్ల వార్డర్స్ పాసింగ్ అవుట్ పరేడ్ పూర్తి చేసుకొని రేపటి నుండి వీధుల్లో చేరుతున్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి కుటుంబ సభ్యుల ముందు ఈరోజు పెరేడ్ చేయడం అభినందనీయమనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## సంత్ సేవలాల్ మహరాజ్ జయంతిని
# జాతీయ పండుగగా ప్రకటించాలి



### రాష్ట్ర బిజెపి ఎంపిలు కేంద్ర మంత్రికి అందించిన వినతి పత్రం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 5:**
బంజారా జాతి ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15 వ తేదీని జాతీయ పండుగగా నిర్వహించాలని కోరుతూ గురువారం నాడు కేంద్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు గజేంద్ర సింగ్ షెఖావత్ ను తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎంపిలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి,సహచర పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , రఘునందన్ రావు మాధవనేని, మరియు మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్. సీతారాం నాయక్ లు కేంద్ర మంత్రి ని కలిసి వినతి పత్రం సమర్పించారు, ఈ వినతి పత్రంలో ఫిబ్రవరి 15 ను బంజారా జాతి దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ని అధికారికంగా జాతీయ పండుగగా ప్రకటించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లుగా ఎంపిలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్. మాధవ్ నేని రఘు నందన్ రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్ లు తెలిపారు,

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ బహిరంగసభ

### ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి.

### బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు. చేసి ఏడాది గడుస్తున్నా ప్రజలకి చేసిన మేలు ఏమీ లేదు అని తెలంగాణ బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ప్రజాభీష్టానికి అనుకూలంగా కాంగ్రెస్ నాన్చుడు ధోరణికి వ్యతిరేకంగా ఆరోజు పార్లమెంట్ లో తెలంగాణ ఏర్పాటుకు బీజేపీ మద్దతు ఇచ్చింది అని,అంతే కాక తెలంగాణ ప్రజలు,ఉద్యమకారులు ఆత్మహత్యలకి పాల్పడవద్దని పార్లమెంట్ సాక్షిగా దివంగిత సుష్మాస్వరాజ్ గారు పిలుపునివ్వడం కూడా తెలిసిందే అన్నారు. తెలంగాణ వచ్చినప్పటికీ గత 10 ఏండ్ల కెసిఆర్ పాలనలో కేవలం వారి కుటుంబం మాత్రమే అభివృద్ధి చెంది యువకులు, ఉద్యోగులు ఆశలకి వ్యతిరేకంగా పాలన సాగింది అన్నారు. తదనంతరం అబద్ధపు హామీలతో,మోసపు మాటలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ మొదటి ఆరు నెలల్లోనే అత్యంత వ్యతిరేకత మూటగట్టుకుంది అన్నారు.

భారతదేశం లో అతి తక్కువ సమయం లో అతి ఎక్కువ వ్యతిరేకత మూటగట్టుకున్న ఘనత తెలంగాణ లో ఉన్న రేవంత్ గారి ప్రభుత్వానికే దక్కింది అని ఎద్దేవా చేశారు.

ప్రజలు అతి కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ మోసపు హామీలు, దృతరాష్ట్ర కౌగిలి అని తెలుసుకుని,కెసిఆర్ రేవంత్ ఇద్దరు ఒకటే



అని గ్రహించి,ప్రధానమంత్రి మోదీ గారి నేతృత్వం లో బీజేపీ కి అత్యధిక మద్దతు తెలుపుతున్నారు అని అన్నారు.

రాష్ట్రం నుంచి ప్రతిపాదనలతో సంబంధం లేకుండా,బీజేపీ తెలంగాణ అధ్యక్షులు,కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు,కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ గారు,బీజేపీ కేంద్ర ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ,చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారు తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి,తెలంగాణలో అభివృద్ధి పనులు వేగంగా జరిగే విధం గా కేంద్రం నించి నిధులు తీసుకువస్తున్నారు అని,రామప్ప సర్క్యూట్,సోమశిల,నేషనల్ హైవే అభివృద్ధి,రాడార్ సెంటర్ ఏర్పాటు,తదితర ఎన్నో కార్యక్రమాలు తెలంగాణ లో బిజెపి చేపట్టిన విషయం ప్రజలు గమనించాలి అని కోరారు.

అసలు అభివృద్ధి అంటే ఏంటో కూడా తెలియని,తెలంగాణ ప్రజల సొమ్ముతో మహారాష్ట్ర,జార?ండ్‌కి ప్రత్యేక విమానాలు హెలికాప్టర్ లలో వెళ్లి,ఘోర పరాభవం పొందిన కాంగ్రెస్ నాయకులు ఈరోజు వేడుకలు అనడం విడ్డూరంగా ఉంది అన్నారు. ప్రజలు నిరంతరం కాంగ్రెస్ పట్ల అసంతృప్తి,అభద్రతా భావనలో ఉన్నారు అని,తెలంగాణ లో బీజేపీ చేపట్టిన ఎన్నో ప్రభుత్వ వ్యతిరేక కార్యకరమాలకి ప్రజల మద్దతు దీనికి ఉదాహరణ అన్నారు.

కాంగ్రెస్ కుటిల పరిపాలన పై ఇప్పటికే కోషన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఛార్జ్ షీట్ విడుదల చేశాం అని,ఇది ప్రజల్లోకి ఇంకా తీసుకువెళ్లడానికి ఈ నెల 7 వ తేదీన సరూర్ నగర్ గ్రౌండ్స్ లో బీజేపీ భారీ బహిరంగసభ నిర్వహిస్తోంది అని తెలియజేశారు.

ప్రజలందరూ అధిక సంఖ్య లో ఈ బహిరంగ సభ లో పాల్గొనాలి అని,కాంగ్రెస్ ఎటువంటి మేలు చేయలేదు అన్న విషయం ఈ సభ ద్వారా చాటిచెప్పాలి అని కోరారు.

తెలంగాణ అంటేనే చైతన్యవంతం ఉన్న ప్రజల గడ్డ అని బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనా హింస కోసం గళమెత్తాలి అని కోరారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్ పదే పదే ఎందుకు విఫలమవుతోంది?

సార్వత్రిక ఎన్నికల్లో వంద స్థానాలు గెలిచి ఉత్తరాధిలో కొద్దిగా పుంజుకున్నట్టు కనిపించిన కాంగ్రెస్ కు మళ్లీ దెబ్బ మీద దెబ్బ. ఎంత బలంగా జనంలోకి వెళ్లినా బీజేపీ ముందు నిలువ లేకపోతోంది. ఆ పార్టీ విజయ పరంపరను అడ్డుకోవటంలో ఘోరంగా విఫలమవుతోంది. గెలిచిన రాష్టాల్లోన్రే బీజేపీ మళ్లీ మళ్లీ గెలుస్తోంది. పైగా, గతంలో కంటే ఎక్కువ సీట్లు, ఓట్లు సాధిస్తోంది? ఇటీవలి హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఇందుకు మంచి ఉదాహరణలు. అంతకు ముందు మధ్యప్రదేశ్. కాంగ్రెస్ గెలుస్తుంది అనుకున్న చోటల్లా ఓటమి పాలవుతోంది. ఎక్కడ పొరపాటు జరుగుతోంది? కాంగ్రెస్ ఎప్పటికైనా అధికారం చేజిక్కించుకోగలదా? కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తాజా సమావేశంలో పాల్గొన్నఅందరిలోనూ ఈ ప్రశ్నలే. వారు సాధారణ నేతలు కాదు. ఎంతో అనుభవం ఉన్నవారు. అయినా ఈ వరుస ఓటములకు కారణాలేమిటో వారు నిర్దిష్టంగా చెప్పలేకపోయారు. నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చను చివరకు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై మరో కమిటీని వేయాలని నిర్ణయించి ముగించారు. ఇది చాలా రొటీన్ గా జరిగేదే. గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత కమిటీలను నియమించింది. ఈ కమిటీల వల్ల ఏమి జరుగుతుందుతో ఎవరికీ తెలియదు. మరోవైపు, బీజేపీ ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలతో ఎన్నికలు సదా సిద్ధంగా ఉంటుంది. మహారాష్ట్ర ప్రయోగాన్ని దేశమంతటా అమలు చేసేందుకు బీజేపీ ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఈ కసి ఏ కోశానా కని పించదు. కనీసం ఒక ఏడాది ముందైనా మనం ఎన్నికలకు సంసిద్ధం కావాలని అర్థం అవుతోందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జులన ఖర్గే వర్కింగ్ కమిటీ సమావేశంలో అన్నారు. మోడీ ఒక ఎన్నికల ఫలితాలు రాకముందే మరో ఎన్నికలకు సిద్ధమయి ఉంటారని కాంగ్రెస్ నేతలు ఇంకా గ్రహించలేదనే విషయం ఖర్గే మాటల ద్వారా స్పష్టమవుతోంది. భారతీయ జనతా పార్టీ వద్ద ఎప్పుడూ ఒకటికి మించిన వ్యూహాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. ప్రత్యర్థి పార్టీలను బలహీన పరిచేందుకు వ్యూహాలను నిరంతరం అమలు చేస్తూనే ఉంటుంది. వివిద రూపాలలో ఉన్నఆ పార్టీ క్యాడర్ నిరంతరం ప్రజలను తమకు అనుకూలంగా తిప్పుకునే పనిలో నిమగ్నమై ఉంటాయి. వీటన్నిటికి తోడు ప్రధాని మోడీ కేంద్రంగా అభివృద్ధి మంత్రాన్ని వివిధ స్థాయిల్లో ఢంకా



బజాయి స్తూనే ఉంటాయి ఆ పార్టీ శ్రేణులు. అన్నిటికి మించి పార్టీకి పుష్కలంగా నిధులున్నాయి. వెరసి, గెలిచిన రాష్టాల్లో్ర మళ్లీ గెలిచేందుకు, ప్రతిపక్షంగా మారిన రాష్ట్రంలో మళ్లీ అధికారం చేజిక్కిం చుకునేందుకు బీజేపీ కసిగా పనిచేస్తుంది. ఇక. కాంగ్రెస్ పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. ఆ పార్టీ వరుసగా ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి కాని వరుసగా అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఇటీవలి కాలంలో లేవు. 2014లో కాంగ్రెస్ హర్యానలో గెలిచినప్పటికీ 2019 నుంచి ఓడిపోతూనే వస్తోంది. పంజాబ్‌లో అయిదేళ్లు పాలించి ఆప్‌కు అధికారాన్ని అప్పగించింది. అదే బీజేపీ గుజరాత్, హర్యానా వరుసగా మూడుసార్లు గెలిస్తే, అస్సాం, త్రిపుర, గోవా, మణిపూర్, యూపీ, ఉత్తరాఖండ్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కింలలో వరుసగా రెండుసార్లు గెలిచింది. కాంగ్రెస్‌తో పోలిస్తే తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జేఎంఎం వంటి ప్రాంతీయ పార్టీలు వరుస విజయాలు సాధించాయి. కాంగ్రెస్‌లో ఆ కసి ఎందుకు కనపడడం లేదు?అదానీ, కులగణన, రాజ్యాంగాన్ని కాలరాయడం ప్రజా సమస్యలు కావా? వాటికి అనుకూలంగా ప్రజలు ఎందుకు స్పందించడం లేదు? అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రశ్నించినట్లు తెలిసింది. అదానీని విమర్శించినంత మాత్రాన కాంగ్రెస్ కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తుందని ఎవరైనా అనుకుంటారా? అదానీపై మిత్రపక్షాలలో కూడా ఏకాభిప్రాయం లేదు. కులగణన గురించి ప్రస్తావించినంత మాత్రాన సామాజిక న్యాయం కోసమే కాంగ్రెస్ పుట్టిందని జనం అనుకుంటారా? బీజేపీ దశాబ్దాలుగా ఒకే సిద్దాంతం ఆధారంగా పనిచేస్తే కాంగ్రెస్ ఒక నిర్దిష్ట సిద్దాంతాన్ని దీర్ఘకాలం కొనసాగించలేకపోతోంది. ఓటమి పాలైనపుడు ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని తగిన చర్యలు తీసుకునివుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. సంస్థా గతంగా చేయాల్సిన పెను మార్పులను సూచిం చేందుకు గతంలో ఆంటోనీ, అహ్మద్ పటేల్ లాంటి వారితో కమిటీలు వేసినా వారి సూచనలు అమలు అయిన దాఖలాలు లేవు. ముఠాతత్వం, కుమ్ములాటలు కూడా ఒక కారణమని చెప్పిన ఖర్గే పార్టీ అధ్యక్ష స్థానంలో ఉండి వాటిని ఎందుకు అరికట్టలేకపోతున్నారో ఎవరు చెప్పగలరు? కాంగ్రెస్‌లో యథాతథ పరిస్థితిని ఆకాంక్షించేవారే ఎక్కువ ఉండడం, సమూలంగా మార్పులు చేసేందుకు పార్టీ అగ్రనేతలు సాహసించకపోవడం వల్ల ఆ పార్టీ బీజేపీని ఢీకొనే శక్తిగా ఆవిర్భవించ గలదన్న నమ్మకాలు కలగడం లేదు. అందుకు ప్రధాన కారణం వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న పార్టీలో తుక్కూ, తుప్పూ బాగా పేరుకుపోయి ఉండడం. అంతే కాదు, ఎన్నికలు లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం చాలా స్తబ్దంగా ఉంటుంది. ఆ సమయాన్ని నిర్మాణాత్మకంగా ఉపయోగించుకున్న దాఖలాలు లేవు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్ నేతలు జనంలో కనపడతారు. ఎన్నికల పక్రియలో అవకతవకలు జరిగాయన్న విషయంలో కాంగ్రెస్ చూపే అధారాలను ప్రజలు విశ్వసించేలా చేయనంతవరకూ ఈవీఎంలపై ఎన్ని ఆరోపణలు చేసినా ఫలితం ఉండదు. పోలింగ్ బూత్ స్థాయి ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి అని ఖర్గే ఆలస్యంగానైనా గ్రహించారు. బీజేపీ సిద్దాంతం మంచిదా కాదా అన్నది వేరే చర్చ. ఆ పార్టీ తన సొంత ఓటు బ్యాంకు నిర్మించుకుంటూ, పెంచుకుంటూ పోతోంది. కాంగ్రెస్ పూర్తిగా బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకుపై ఆధారపడుతోంది. తన ఓటు బ్యాంకును తానే స్వంతంగా నిర్మించుకోనంతవరకూ కాంగ్రెస్ భవిష్యత్తు అగమ్యగోచరమే.



## పెరుగుతున్న గాలిలో నాణ్యత

ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముంద్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది.

గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# సంచలనం రేపుతోన్న హరీష్ ఫోన్ ట్యాపింగ్ కేసు

హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. ఈ కేసులో మాజీ మంత్రి హరీష్ రావుపై కేసు నమోదైంది. సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేస్సు ÷ల్ చేశారు. హరీష్‌తోపాటు ట్యాపింగ్ కేసులో నిందితుడైన రాధాకిషన్ రావుపై 120 బీ, 386, 409, ఐటీ యాక్ట్ కింద కేసులు పెట్టారు. పక్కా ఆధారాలతో అన్నీ జనం ముందు ఉంచింది. ఇప్పుడు కేసు ఆ దిశగానే ముందుకు వెళు తున్నట్టు కనిపిస్తోంది. గత నెల 18న సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీష్ రావు పాత్రపై వివరాలు పోలీసులకు అందించారు. గతంలో ఓసారి డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసీపీని కలిసి ఈయన ఫిర్యాదు చేశారు. దానికి సంబంధించి తర్వాత వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా తన ఫోన్‌ను హరీష్ రావు ట్యాప్ చేసినట్టు పేర్కొన్నారు చక్రధర్ గౌడ్. ఆయన ఇచ్చిన ఆధారాలను స్వీకరించిన పోలీసులు విచారణ మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే హరీష్‌పై పంజాగుట్ట పీఎస్‌లో కేస్సు ÷ల్ అయింది. తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని చక్రధర్ గౌడ్ కీలక విషయాలను పోలీసులకు వివరించినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేటలో వార్ రూం ఏర్పాటు చేశారు ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు. తర్వాత తన ఫోన్ ట్యాప్ చేశారని అంటున్నారు చక్రధర్ గౌడ్. హరీష్ రావు దగ్గరుండి ఇదంతా చేయించారని ఆరోపించారు. ఆయనకు రాజకీయంగా అడ్డు వస్తున్నానని కక్షగట్టి ఇలా చేశారని, ఆయన్ను జైల్లో వేయాలని కోరారు. 2023 నుండి ఇప్పటిదాకా ఫోన్ ట్యాపింగ్ పైన



కొట్లాడుతున్నానని, గతంలో డీజీపీకి వినతిపత్రం ఇచ్చానని చెప్పారు. న్యాయం జరగకపోవడంతో కోర్టుకు వెళ్లానన్నారు. తన ఇంట్లో 20 ఫోన్లు ట్యాప్ అయ్యాయని, రాధాకిషన్ రావు చంపుతా అని బెదిరించాడని తెలిపారు. తన మీద అత్యాచారం కేసు, ఉద్యోగాల మోసం కేసులు పెట్టించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని వాపోయారు. హరీష్ రావు ఎన్నో కుటుంబాలను, వ్యాపారస్తులను లొంగదీసుకున్నారని, తన మీద 6 కేసులు పెట్టించారని ఆరోపించారు చక్రధర్ గౌడ్. అనేక ఇబ్బందులు పెట్టి బీఆర్ఎస్ పార్టీలోకి రమ్మని ఒత్తిడి చేశారని అన్నారు. హరీష్ రావుతో తనకు ప్రాణహాని ఉందని డీజీపీకి విన్నవించుకున్నానని, ఆయనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారి అని చెప్పారు. ఖఆర్ఎస్ హయాంలో అప్పటి ప్రతిపక్ష నాయకుల ఫోన్లను విచ్చలవిడిగా ట్యాప్ చేశారని,కేటీఆర్, హరీష్ రావు సూచనల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది కాంగ్రెస్ నేతల వాదన. అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని, నిఘా వ్యవస్థ, పోలీస్ వ్యవస్థను ఎలా తప్పుదారిన వాడుకున్నారో ఇదే నిదర్శనమని విమర్శించారు. వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వ వ్యవస్థను ఉపయోగించడమే కాకుండా ప్రత్యేక పరికరాలు తెప్పించి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పుడు తాజాగా హరీష్ రావుపై కేసు నమోదు కావడంతో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ నెలకొంది. కానీ, ఆయన మాత్రం ఇది అక్రమ కేసుగా కొట్టిపారేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఆయనే ఓ ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఎవరేమన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది.

# కార్పొరేటర్ నుంచి ముఖ్యమంత్రి వరకు..

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణ స్వీకార చేస్తున్నారు. ఆయనకు ఈ పదవి ఊరకే దక్కలేదు. నాలుగు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, రాష్ట్రంలో బీజేపీని అతిపెద్ద పార్టీగా నిలబెట్టడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఫడణవీస్ దాదాపు 30 ఏళ్లుగా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఆయన కుటుంబానికి ఆర్ఎస్ఎస్ తో అనుబంధంతో పాటు, రాజకీయ నేపథ్యముంది. తండ్రి గంగాధర్ ఫడణవీస్ బీజేపీ కీలక నేతల్లో ఒకరు. ఆయన చాలా ఏళ్లపాటు ఎమ్మెల్యేగా కొనసాగారు. విద్యార్థి దశలో ఏబీవీపీ నేతగా ఎదిగారు. గడ్కరీ అడుగుజాడల్లో నడుస్తూ, ఆ తర్వాత కొద్దికాలానికే రాజకీయాల్లో క్రియాశీలకంగా మారారు. 1992లో, 22 ఏళ్లకే కార్పొరేటర్‌గా నాగ్‌పూర్ మున్సిపల్

కార్పొరేషన్‌లో అడుగుపెట్టారు. అలా ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఇతర రాజకీయ నాయకులతో పోలిస్తే ఆయన సులువుగానే రాజకీయాల్లోకి వచ్చారని చెప్పవచ్చు. 1992లో తొలిసారి కార్పొరేటర్ అయ్యారు, నిజానికి ఆ ఎన్నికలు 1989లో జరగాల్సి ఉంది. అప్పటికి ఆయనకు వయసు సరిపోదు, కానీ అదృష్టవశాత్తూ ఆ ఎన్నికలు వాయి దాలు పడడంతో చిన్నవయసులోనే కార్పొరేటర్ అయ్యారు. ఆ తర్వాత, చిన్నవయసులోనే నాగ్‌పూర్

మేయర్ అయ్యారు. అనంతరం, శివసేన - బీజేపీ తొలి సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడంతో జరిగిన 1999 ఎన్నికల్లో గెలిచి మొదటిసారి శాసన సభలో అడుగుపెట్టారు. ఫడణవీస్ రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో నాగ్‌పూర్, విదర్భ ప్రాంతాల్లో నితిన్ గడ్కరీ హవా నడిచేది. ఫడణవీస్ ఆయన

అడుగుజాడల్లోనే రాజకీయంగా తొలి అడుగులు వేశారు. ఆ తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో గడ్కరీని వీడి, ఆయన ప్రత్యర్థి గోపీనాథ్ ముండే వర్గానికి దగ్గరయ్యారు. అలా, 2013లో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని దక్కించుకోగలిగారు. దేవేంద్ర ఫడణవీస్‌ను ఆర్ఎస్ఎస్‌లో కీలక సభ్యుడిగానూ, అధిష్టానానికి విధేయుడిగానూ చెబుతారు. అది ఆయనకు మేలు చేసింది. మరో విషయమేంటంటే, 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత మోదీ - షా సారథ్యంలోని బీజేపీ నితిన్ గడ్కరీకి అంత అనుకూలంగా లేదని చెబుతుంటారు. అదే సమయంలో, రాష్టాల్లో్ర మెజారిటీ వర్గానికి చెందిన నాయకుడిని



కాకుండా, మైనారిటీ వర్గానికి చెందిన నాయకుడిని ముఖ్యమంత్రిని చేసే వ్యూహాన్ని బీజేపీ అమలు చేసింది. అలా మరాఠాయేతరుడైన దేవేంద్ర ఫడణవీస్‌కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవి దక్కింది. ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో ఫడణవీస్ మహారాష్ట్రలో అధికార కేంద్రంగా ఎదిగారు. మోదీ అడుగుజాడల్లో నడుస్తూ, ఒకవైపు అభివృద్ధి ఇమేజ్, మరోవైపు పార్టీలో తన ప్రత్యర్థులను తగ్గించుకోవడం వంటి వ్యూహాలను అమలు చేశారు. నిజానికి, సొంత పార్టీలోని ప్రత్యర్థులనే ఫడణవీస్‌కు పెద్దసవాల్ అంటారు విశ్లేషకులు. నితిన్ గడ్కరీ, ఏక్‌నాథ్ ఖడ్సే, పంకజ ముండే, వినోద్ తావ్డే, చంద్రకాంత్ పాటిల్‌లను ఆయనకు ప్రత్యర్థులుగా భావిస్తారు. వీరిలో నితిన్ గడ్కరీ కేంద్ర మంత్రిగా జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాల్సి రావడంతో రాష్ట్ర రాజకీయాల్లో జోక్యం తగ్గిపోయింది. ఇతర ప్రత్యర్థుల దారులు కూడా మూసుకుపోవడంతో ఫడణవీస్‌కు దాదాపు అడ్డంకులు తొలగాయి. మంత్రులుగా ఉన్న ఏక్‌నాథ్ ఖడ్సే, పంకజ ముండే, వినోద్ తావ్డేలు వరుస వివాదాలతో ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. దాంతో ఇప్పుడు మహారాష్ట్ర బీజేపీలో తిరుగులేని నేతగా కొనసాగుతున్నారు.

# ట్రంప్ దూకుడు మళ్లీ మొదలు!

సరిగ్గా నెల రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడిగా మరొకసారి గెలిచిన డొనాల్డ్ ట్రంప్, ఇంకా పదవీ బాధ్యతలు చేపట్టక ముందే తన దూకుడుతనాన్ని, దుందుడుకు స్వభావాన్నీ ప్రదర్శిస్తున్నారు. ఆయన అధికార పగ్గాలు స్వీకరించడానికి ఇంకా నెలా పదిహేను రోజుల సమయం ఉంది. అప్పటి దాకా ఓపిక పట్టలేకపోతున్న ట్రంప్, రోజుకో వివాదాస్పద ప్రకటన చేస్తూ, వార్తల్లో వ్యక్తిగా నిలుస్తున్నారు. తొలిసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్ అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. అధ్యక్షుడిగానే కాదు, వ్యక్తిగానూ అనేక వివాదాలకు కేంద్రబిందువుగా మారారు. ఆర్థిక లావాదేవీల్లో అక్రమాలకు పాల్పడ్డారని, ఒక పోర్న్ నటితో అక్రమ సంబంధం నెరిపారని ఆయనపై అభియోగాలు వచ్చాయి. వీటిలో కొన్ని న్యాయస్థానాలలో రుజువయ్యాయి కూడా.

అయినా ట్రంప్‌ను ఎన్నుకోవడంలో అమెరికన్లకు ఇవేవీ అడ్డురాలేదు. ప్రజలు తననుంచి ఏం ఆశిస్తున్నారో స్పష్టమైన నేపథ్యంలో జనవరిలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టవలసి ఉండగా ఈలోగానే ట్రంప్ తన నిర్ణయాలను అమలు చేయడం మొదలు పెట్టినట్లు తాజా పరిణామాలను చూస్తే అర్థమవుతుంది. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజునే చైనా, మెక్సికో, కెనడాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై కొత్త సుంకాలను విధిస్తానంటూ ప్రకటించి, తనదైన తెంపరితనాన్ని ప్రదర్శించారు. అమెరికాలో వేలాది మంది మరణానికి కారణమవుతున్న ఫెంటానిల్ డ్రగ్‌ను ఆయా దేశాలు అక్రమంగా తమ దేశంలోకి డంప్ చేస్తున్నాయనే అక్కసుతో ట్రంప్ చేసిన ఈ హెచ్చరికను సానుభూతితో అర్థం చేసుకోవచ్చు. కానీ సుంకాలు విధించడం సమస్యకు పరిష్కారం అనిపించుకోదు. అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తువులపై చైనా అండ్ కో కూడా సుంకాలు విధిస్తాయన్న సంగతిని ట్రంప్ విస్మరించడమే విచిత్రం. తాజాగా హమాస్ ఉగ్రవాద సంస్థకు ఆయన చేసిన హెచ్చరిక కూడా ఈ కోవకు చెందినదే. జనవరి 20న తాను బాధ్యతలు స్వీకరించేలోగా బందీలను విడచిపెట్టకపోతే నరకం చూపిస్తానంటూ ఆయన చేసిన హెచ్చరిక పిల్లి శాపానికి ఉట్టి తెగదనే సామెతను గుర్తుకు తెస్తోంది. పద్నాలుగు నెలలుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ యుద్ధానికి తెరదించేందుకు బైడెన్ నాయకత్వంలోని అమెరికా, ఖతార్, ఈజిప్ట దేశాలు చేస్తున్న సంధి ప్రయత్నాలు ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు.

ఉగ్రవాదుల ఏరివేత పేరిట అటు గాజా, ఇటు లెబనాన్‌పై దాడులకు తెగబడుతూ వేలాది అమాయక జనం ప్రాణాలను బలిగొంటున్న ఇజ్రాయెల్‌ను ఒక్క మాట అనకుండా హమాస్‌కు మాత్రమే హెచ్చరికలు జారీ చేయడంలో ట్రంప్ ఏకపక్ష వైఖరి అర్థమవుతోంది. తాను హెచ్చరించినంత మాత్రాన హమాస్ ఉగ్రవాదులు భయపడిపోయి బందీలను వదిలిపెడతారను కోవడం భ్రమ మాత్రమే. బ్రిక్స్ దేశాలపైనా ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు. రష్యాలోని కజాన్ వేదికగా రెండు నెలల క్రితం బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగిన నేపథ్యంలో ఉమ్మడి కరెన్సీ రూపొందించడంపై బ్రిక్స్ సభ్యత్వ దేశాలు దృష్టి సారించాలంటూ రష్యా అధినేత ఇచ్చిన పిలుపు ట్రంప్ ఆగ్రహానికి కారణమైంది. డాలర్‌ను కాదని బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందించాలనుకుంటే ఆయా దేశాలపై వంద శాతం సుంకం విధిస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. పుతిన్ పిలుపునిచ్చినంత మాత్రాన ఇప్పటికిప్పుడే బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందిస్తాయనుకోవడం హాస్యాస్పదం. బ్రిక్స్‌లో విషయం ఏమంటే బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందించుకుంటే చైనా, రష్యాల ఆధిపత్యం పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇది భారత్‌కు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాబోదు.

ఇవన్నీ గమనించకుండా, ఏమాత్రం ఆలోచించకుండా లేడికి లేచిందే పరుగన్నట్లు ఏది తోస్తే అది మాట్లాడటం




సభ్యత్వ దేశాలుగా ఉన్న చైనా- భారత్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది.

ఈ రెండింటి మధ్యా వ్యూహాత్మకంగా ఎన్నో విభేదాలు ఉన్న నేపథ్యంలో ఉమ్మడి కరెన్సీకి ఒకే తాటిపైకి వచ్చే అవకాశాలు ఎంతమాత్రం లేవు. పైపెచ్చు అమెరికా -భారత్‌ల మధ్య పటిష్టమైన స్నేహ సంబంధాలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఉమ్మడి కరెన్సీకి తలొగ్గి, అగ్రరాజ్యంతో భారత్ ఏరికోరి విభేదాలు కొనితెచ్చుకుంటుందనుకోవడం అవివేకం. మరొక అగ్రరాజ్యం అధ్యక్షుడికి శోభించదనే విషయాన్ని గుర్తెరగాలి. ముందూవెనకా ఆలోచించకుండా మాట్లాడటం వల్ల ఆయన చేతల మనిషిగా కాక, మాటల మనిషిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

అధ్యక్ష హోదాలో తాను తీసుకునే నిర్ణయాలు కేవలం అమెరికాకే కాకుండా, పరోక్షంగా అనేక దేశాలను ప్రభావితం చేస్తాయనే వివేచనతో ముందడుగు వేస్తే, అమెరికాకే కాకుండా ప్రపంచదేశాలకు కూడా శ్రేయోదాయకంగా ఉంటుంది.



# రాష్ట్రంలో పలు చోట్ల కురిసిన వర్షం

### కొన్ని చోట్ల వర్షంతో కురిసిన వరి ధాన్యం
### ఆందోళనలను వ్యక్తం చేసిన రైతులు
### ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు లో రైతులకు మద్దతు ధరను ఇవ్వాలని డిమాండ్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 5:** రాష్ట్రంలో గురువారం నాడు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది, దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అలాగే పలు చోట్ల ధాన్యం కుప్పలు తడిసి పోయినట్లుగా తెలుస్తోంది, దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, అయితే రాష్ట్రంలోని మెదక్, సిద్దిపేట,సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాలలో వర్షం కురిసింది, దీంతో ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు, అయితే ధాన్యం కొనుగోళ్లలో అధికారులు రైతులకు సహకరించాలని న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు, అలాగే వర్షం నీటితో రోడ్లు పూర్తిగా జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.




# నూతన రోడ్డును నిర్మించండి

**తుర్కయంజాల్,వెలుతురు: డిసెంబర్ 05**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 10వ వార్డ్ లోని మున్సిపాలిటీ కార్యాలయం నుంచి ఇండస్ వాల్యూ స్కూల్ వరకు రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగల్ల రమేష్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో వాటర్ లైన్ గురించి రోడ్డును తొవ్వడం జరిగిందని తవ్వి 45 రోజులు అవుతున్న ఎలాంటి మరమత్తులు చేయలేదని నిత్యం రద్దీగా ఉండే రోడ్డు అద్వాన స్థితికి చేరుకొని వాహనదారులకు బస్తివాసులు ఇబ్బందులు పడుతున్నారని, దాదాపు 30 సంవత్సరాల క్రితం వేసిన సీసీ రోడ్డు మొత్తం పాడయింది. కాబట్టి మరమత్తులు బదులు అక్కడ కొత్తగా సీసీ రోడ్డు వెయ్యాలని మున్సిపల్ కమీషనర్ ను వారు కోరడం జరిగింది.

# పెద్ద అంబర్‌పేట్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన: ఎంఎల్ఏ

**వెలుతురు, పెద్ద అంబర్‌పేట్, డిసెంబర్ 5:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ లో గురువారం నాడు జరిగిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు , ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ




మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కర్ చారి మరియు పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ చైర్మన్ పండుగల జయ శ్రీ, వైస్ చైర్మన్ చామ సంపూర్ణ. కౌన్సిలర్స్,ప్రజాప్రతినిధులు వద్దేపల్లి విద్యావతి, సిద్దంకి కృష్ణా రెడ్డి. జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రికార్డ్ సృష్టించిన శివ చరణ్ రెడ్డి

**వెలుతురు, ఎల్ బి నగర్, డిసెంబర్ 5:**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 3,68,581 ఓట్లు నమోదు చేసి చరిత్ర సృష్టించిన ఎల్ బి నగర్ కు చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కిడి శివ చరణ్ రెడ్డికి పలువురు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన పలువురు యువజన కాంగ్రెస్ నాయ కులు, తదితరులు శివ చరణ్ రెడ్డి ని కలిసి భవిష్యత్ లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ



సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన మద్దతు ఎంతో గొప్పదని అన్నారు, అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు సిఎం కృషి చేస్తున్నారని శివ చరణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానికత ఆధారంగా టీచర్లకు బదిలీ అవకాశం కల్పించాలి

### 317 జీవో బాధిత టీచర్లందరికీ ప్రభుత్వం న్యాయం చేయాలి
### ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాంని కలిసిన టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి లు గురువారం రోజున ఉదయం ఏమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరాం గారిని వారి నివాసంలో కలిసి కింది అంశాలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

1. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికీ స్థానిక జిల్లాలో లోకల్ క్యాడర్లో రీ-అలోకేషన్ ఉత్తర్వులు వచ్చే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది.
2. 317 జీవోపై ప్రభుత్వం ఇటీవల వెలువర్చిన 243, 244 జీవోల ద్వారా ఉపాధ్యాయులకు ప్రయోజనం కలిగే



పరిస్థితులు లేవని, స్పౌజు కేటగిరి మెడికల్ మరియు తదితర కేటగిరీలలో లోకల్ క్యాడర్ మార్పు కోసం వేచి చూస్తున్నా ఉపాధ్యాయులందరికీ బదిలీ అవకాశం కల్పించేలా ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం వచ్చేలా చూడాలని కోరారు.
3. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా స్పౌజ్ కేటగిరిలో బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. ఏమ్మెల్సీ 317 జీవో బాధిత టీచర్లకు న్యాయం జరిగేటట్లు చూస్తానని సానుకూలంగా స్పందించారు.
4. నిర్మల్ జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతుల పక్షాన నిలబడ్డాడనే ఆరోపణతో సంబంధంలేని అంశాలను చూపి నిర్మల్ జిల్లా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి విజయ గారిపై విధించిన సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది.

ఏమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం వెంటనే నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి గారితో ఫోన్లో సంప్రదించి విజయ గారి పైన ఉన్న సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని దానికి సంబంధించిన ప్రాసెస్ ను పూర్తి చేయాలని కోరడం జరిగింది.

# హయత్ నగర్‌లో కుక్కల స్వైరవిహారం

### -గుంపులుగా చేరి ప్రజలపైకి దాడికి యత్నం చేస్తున్న కుక్కలు
### -హయత్ నగర్‌లో ఎక్కడ చూసినా కుక్కల గుంపులే

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 5:**

రంగా రెడ్డి జిల్లా హయత్ నగర్ లోని పలు కాలనీలలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని ఆయా కాలనీల వాసులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఇటీవల కుక్కల దాడులు పెరగడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అలాగే కుక్కల దాడి సంఘటనలు నిత్యం జరుగుతున్నా నేపథ్యంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు, చిన్న పిల్లలు స్కూల్‌కు వెళ్లే సమయంలో జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు. అలాగే పెద్దలు సైతం జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది, హయత్ నగర్‌లోని లెక్చరర్ కాలనీ రామాలయం, ఎల్లారెడ్డి కాలనీ. బొమ్మలగుడి తో పాటుగా ఇతర ప్రాంతాల్లో సైతం ఇదే తరహా కుక్కల సంచారం ఎక్కువగా కనిపిస్తోంది. కుక్కల స్వైర్య



విహారంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజలు కుక్కల బారినుంచి తమను రక్షించాలని అధికారులను కోరు తున్నారు. గురువారం నాడు లెక్చరర్స్ కాలనీలో రామా లయం సమీపంలో ఓ వ్యక్తిని కుక్కలు చుట్టుముట్టి దాడికి ప్రయత్నం చేశాయి. దీంతో ఆ వ్యక్తి తనను తాను రక్షించు కునేందుకు



ప్రయత్నించడంతో పాటు ఇతరుల సహాయంతో కుక్కల దాడి బారినుంచి తప్పించుకున్నాడు. అధికారులు స్పందించి వెంటనే హయత్ నగర్‌లోని పలుచోట్ల స్వర్య విహారాలను చేస్తున్న కుక్కలను పట్టుటించే ప్రయత్నాలు అధికారులు చేపట్టాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

### సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న 40 సంవత్సరాలలోపు గల వ్యక్తులు, ఆయా సంస్థల ప్రతినిధులు

# శ్రీ జనమంచి గౌరీ జి యువ పురస్కార్ ఎంపిక ప్రక్రియకు దరఖాస్తు చేసుకోగలరు

### -ఏబీవీపీ తెలంగాణ

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 23 నుంచి 25వ తేదీలలో సిద్దిపేట్ లో జరగనున్నాయి. ఏబీవీపీ విద్యార్థి సంస్థ 75 సంవత్సరాల ప్రస్థానంలో రాజకీయ పార్టీలకు అతీతంగా జాతీయ భావ సిద్ధాంతంతో విద్యార్థి యువతలో జాతీయ భావాన్ని నింపుతూ విద్యారంగ సమస్యలు మరియు సమాజంలోని అనేక సమస్యల పైన అనునిత్యం పోరాడుతూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ జాతీయ పునర్ నిర్మాణం వైపు అడుగు వేస్తున్న సంస్థ ఏబీవీపీ. విద్యార్థి పరిషత్ లో ఒక కుటుంబం అనే భావనతో పనిచేయడం జరుగుతుంది. అదేవిధంగా విద్యార్థి పరిషత్ లో దేశవ్యాప్తంగా వందలాదిమంది తమ వ్యక్తిగత జీవితాలను కుటుంబాలను వదిలి దేశం ముందు తర్వాతే నేను అనే భావంతో తమ జీవితకాలమంతా పూర్తి సమయ కార్యకర్తగా భరతమాత సేవలో కొనసాగుతున్నారు. అలాంటి వారిలో ఒక మహానుభావులు శ్రీ జనమంచి గౌరీ శంకర్ జి దాదాపు విద్యార్థి పరిషత్ లో 35 సంవత్సరాలు పూర్తి సమయ కార్యకర్తగా పనిచేస్తూ విద్యార్థి పరిషత్ అంటే కేవలం ఉద్యమాలకే పరిమితం కాదు సేవా కార్యక్రమాలు కూడా చేయగలదు అని వారు పనిచేస్తున్నటువంటి తరుణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి సేవా గుణాన్ని ప్రేరేపించే గొప్ప సంస్థగా నిరూపించిన వ్యక్తి గౌరీ జి.

వారు విద్యార్థి పరిషత్ లో ఒక కార్యకర్త స్థాయి నుంచి అఖిలభారత సహ సంఘటన మంత్రి స్థాయికి ఎదిగి ఎంతోమందికి ఆదర్శప్రాయులయ్యారు. వారు 2001 జులై 17న బెంగళూరులోని ప్రశాంతి కుటీర్ లో పరమపదించడం జరిగింది. వారి సేవా భావానికి స్ఫూర్తిగా సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి యువతను ప్రోత్సహించాలనే ఆలోచనతో అవార్డు ప్రధానం చేయడం జరుగుతుంది. ఏబీవీపీ ప్రతి సంవత్సరం జరిగే రాష్ట్ర మహాసభల్లో దరఖాస్తు చేసుకున్నటు వంటి వ్యక్తుల జాబితాను పరిశీలించి వారిలో ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుంది.ఎంపికైన వారికి ఏబీవీపీ రాష్ట్ర మహాసభలలో 50 వేల నగదు మరియు జ్ఞాపిక తో సత్కరించడం జరుగుతుంది. కావున సేవ కార్యక్రమాలు చేస్తున్నటువంటి 40 సంవత్సరాల లోపు గల వ్యక్తులు, ఆయా సంస్థ ప్రతినిధులు గౌరీ జి యువ పురస్కార్ కు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోగలరు.

దరఖాస్తు వివరాలు :sosabvptg@gmail.com
State Office No 94408 04821
Ramakrishna sir 9490866833
Pramod sir 7702246262
Murali sir 94401 06774

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు సరికాదు..

### - మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..

**కూకట్‌పల్లి, డిసెంబర్ 5 వెలుతురు:** ప్రజాపాలనలో ప్రశ్నించడమే తప్పుగా పరిగణిస్తూ బీఆర్ఎస్ నాయకులను ఎక్కడిక్కడ పోలీసులతో కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు చేయించడం సరైంది కాదని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇంటిని భారీగా పోలీసులు మోహరించారని తెలుసుకున్న మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాధవరం రంగరావు నియోజకవర్గ నాయకులతో కలిసి మద్దతుగా కౌశిక్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అయితే వారిని పోలీసులు అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్ట్ అయిన వారికి మద్దతుగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కి చేరుకున్నారు.

ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారని ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్తే అక్కడ పోలీసులు దురుసుగా ప్రవర్తించి కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు.




సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతూ ఇంకొక వైపు ప్రతిపక్షాలు గొంతు నొక్కుతున్నారని ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నారు. చెప్పేది ప్రజా పాలన చేసేది రాక్షస పాలన అని పేర్కొన్నారు.

అసలు ప్రజాపాలన ఎక్కడ ఉంది..? ప్రజాస్వామ్యము ఏడవ గ్యారెంటీ అని అన్నారు. ఇప్పటి వరకు ఆరు గ్యారెంటీలు నెరవేర్చలేదు కానీ ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్యం అని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా రోజుకో కొత్త డ్రామాకు తెరతీస్తూ ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంగా ప్రజల పక్షాన ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించడం తమ బాధ్యత అన్నారు. ప్రతిపక్షం ఎమ్మెల్యేలు ఏదైనా అడిగితే అక్రమ అరెస్టులు చేస్తున్నారని అప్పటి ఇందిరమ్మ పాలనలో దేశంలో పెట్టిన ఎమర్జెన్సీ కంటే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టే ఎమర్జెన్సీ దారుణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాలా హరీష్ రావు, మరబోయిన రవి యాదవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ నాయకులు వెన్నుముక

### కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుంది..
### యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారిని సత్కరించిన శేరి సతీష్ రెడ్డి..

**కూకట్‌పల్లి, డిసెంబర్ 5 వెలుతురు:**

కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ నాయకులు వెన్నుముక లాంటివారని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండి సలీం, యువజన మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆరిఫ్, మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా కృష్ణ, గెలుపొందారు.

ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి గురువారం తన కార్యాలయంలో వారిని ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందన్నారు. అందరు కలిసి మెలసి పార్టీ అభివృద్ధి కోసం



పని చేయాలని కోరారు. కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుంది.

ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ యాదవ్, కే పి హెచ్ బి డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొయిజ్, చంద్రశేఖర్, రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంస్కృతిలో మహిళా శక్తి చాలా గొప్పది

### మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

### - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





**రంగారెడ్డి జిల్లా, వెలుతురు:**
మహిళలు అన్ని రంగాల్లో ముందంజ లో ఉండాలని గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.
గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా మాదాపూర్ లోని శిల్పారామం పక్కన ఇందిర మహిళా శక్తి బజార్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ దేశ సంస్కృతి లో మహిళా శక్తి చాలా గొప్పదని,తెలంగాణ రాష్ట్రంలో మహిళ సహాయక సంఘాలు అన్ని రంగాలలో ముందంజలో ఉండటం మహిళలకు గర్వకారణమని తెలిపారు.

సమాజాభివృద్ధిలో ఆర్థికంగా అభివృద్ధి చేయుటకు అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడం తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకు 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది వారి కుటుంబ అభివృద్ధిలో పాలు పంచుకోవడం మంచి శుభ పరిణామం అని తెలిపారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళలు మహాశక్తిగా ఎదగటానికి 500 కోట్ల విలువైన ఇందిరా మహిళా శక్తి బజారును నేడు రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిందని తెలిపారు. శిల్పారామం పక్కన మూడున్నర ఎకరాల స్థలంలో మహిళల ఎదుగుదలకు ఈ బజారు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న కాలంలో 65 లక్షల మంది ఉన్న సభ్యులను కోటి మంది సభ్యులను చేసినట్లయితే ప్రతి మహిళను కోటీశ్వరులు చేసే బాధ్యత తమ ప్రభుత్వానిదే అని అన్నారు.

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ సోలార్ పవర్ ప్లాంట్ లో కూడా వారిని భాగస్వామ్యం చేస్తున్నామని, అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో, ఆర్టీసీ బస్సులు నడిపే వాటిల్లో ప్రతి రంగంలో వారిచే వ్యాపారాలు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించి ప్రభుత్వ పరంగా నాలుగు వేల కోట్లు రూపాయలను ఆర్టీసీకి చెల్లించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజారును దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతి సందర్శకులు ఈ బజారును తిలకించే విధంగా వస్తువులు తయారు చేయాలని అమ్మకాలు అదేవిధంగా సాగాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఉమ్మడి జిల్లాలో మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

డిసెంబర్ 9వ తేదీన రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ ఉంటుందని దీనికి పెద్ద ఎత్తున మహిళలు హాజరుకావాలని ఆయన సూచించారు. రోజు రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకు కావలసిన సదుపాయాలు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా కల్పిస్తుందని తెలిపారు. దానిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఎదగాలన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలు భాగస్వాములై పురుషుల కంటే మహిళలు ఆర్థికంగా ముందంజలో ఉండాలని ఆయన తెలిపారు. ప్రతి జిల్లా కలెక్టరేట్ లో అమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయడంతోపాటు, వారు ఏ రంగంలో నైపుణ్యం చూపిస్తే వాటికి అనుగుణంగా వారికి ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వపరంగా సబ్సిడీలు అందించడం జరుగుతుందని తెలిపారు.

ముందుగా 106 స్టాళ్లను సందర్శించి, మహిళా సంఘాల ప్రతినిధులతో మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో గవర్నర్ సతీమణి దీపా దేవ్ వర్మ రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క, శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, అరికెపూడి గాంధీ, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సెర్ఫ్ సీఈవో డి దివ్య, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి .నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా, (వెలుతురు):**
రంగారెడ్డి జిల్లాలోని రాజేంద‌ర్ న‌గ‌ర్ ఈవీఎం గోడౌన్స్‌ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్‌లు, ఎన్నికల సామాగ్రిని గదులను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భాంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం భద్రపరిచిన గోడౌన్ ను వారి సమాక్షంలో సీల్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, రాజవర్ధన్ రెడ్డి ఎలక్షన్ సుపరిటెండెంట్, కె.రఘు టెక్నికల్ మానేజర్ రంగారెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదం జరిగి వారం రోజులు గడుస్తున్నా

# కేసును పట్టించుకోని పోలీసులు

### - న్యాయం చేయాలని బాధితుని భార్య ఆవేదన



**శంకర్‌పల్లి, వెలుతురు డిసెంబర్ 5:** రోడ్డు ప్రమాదంలో నా భర్త ఇంకా చికిత్స పొందు తున్నాడని, వారం క్రితం అతి వేగంగా వచ్చి బైక్ తో ఢీ కొట్టిన యువకుని వాహనం నేటికి శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ కు రాక పోవడం విడ్డూరంగా ఉందని బేస్త సత్తయ్య భార్య రేణుక విలేకరులతో వాపోయింది. గురువారం ఆమె విలేకరులతో మాట్లా డుతూ నిర్లక్షంగా, వేగంగా బైక్ నడిపిన యువకుడు అజయ్ కి డ్రైవిగ్ లైసెన్స్ లేదన్నారు. కాగా గుద్దిన బైక్, అజయ్ తండ్రి పేరున రిజిస్టర్ అయ్యి ఉందని తెలిపారు. బండి ఓనర్లు లైసెన్స్ లేని వ్యక్తులకు తమ వాహనాలను ఇవ్వవద్దని ట్రాఫిక్ నియమాలు చెబుతుంటే, ఇక్కడ మాత్రం అవేమి పట్టనట్లు గా పోలీస్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. అజయ్ వల్ల నా భర్త తలకు బలమైన గాయం జరగి, బుజం ఎముక విరగడం తో ఇప్పటి వరకు ఆసుపత్రికి ఖర్చులు మందులతో కలిపి ఇతరత్రా రూపాయలు 70వేల దాటాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్థానిక శంకర్ పల్లి పోలీసులు అజయ్ పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకొని బైక్ ను తీసుకురావాలని ఆమె కోరారు.

# సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### పుష్ప 2 సినీ ఆర్టిస్టు జె.నాగ లక్ష్మిని పురస్కారంతో సత్కరిస్తున్న వేణుగోపాలచారి తదితరులు...



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
సమాజసేవలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములై తమవంతు సహకారాలు అందించేతత్వాన్ని అలవర్చుకోవాలని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి పేర్కొ న్నారు. పినాకిని యూత్ వె ల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీత్యాగరాయగానసభలో "అం తర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం" జరిగింది ఈ కార్యక్రమానికి వేణు గోపాలచారి ముఖ్య అతిథిగా హాజ రై వివిధ రంగాల ప్రముఖులు సత్క రించి, ప్రసంగించారు. అంబేద్కర్, మదర్‌థెరిస్సాలను స్ఫూర్తిగా తీసుకుని వారు చూపిన మార్గంలో నడ వాలని కోరారు. పినాకిని సంస్థ అధి నేత మురళీమోహన్ రాజు నిర్వ హిస్తున్న సాంస్కృతిక, సేవ కార్య క్రమాలను కొనియాడారు. స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులను గుర్తిం చి సత్కరించుకోవడం అభినందనీ యం అన్నారు. అసోసియేషన్ అ ధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ.. ప్రజలు, ప్రభుత్వా లు స్వచ్ఛంద సేవకుల, సంస్థల కృ షిని అభినందించి ప్రోత్సహించా లన్నారు. ఎటు వంటి లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థలు గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారని వివరించారు. అనంతరం ఉత్తమ సేవా అవార్డు గ్రహీతలు నర్ల సురేష్, అ లియా భాను, మిరియాల లక్ష్మి, నర సింహులు గౌడ్, ఎస్.రేష్మ కౌర్, కె.వి జయకు మార్, జె.నాగలక్ష్మి(పుష్ప 2 సినీ ఆర్టిస్టు), ఉన్నం వెంకటేశ్వ ర్లులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయ మూర్తి బూర్గుల మధుసూధన్, ఆ యుర్వేద వైద్యులు డాక్టర్ కూరపా టి శ్యాందన్, రచయిత్రి డాక్టర్ రాధ కుసుమ, వై.చంద్రశేఖర్ రెడ్డి తదిత రులు పా ల్గొన్నారు.

### కనకాల శ్యామ్ కురుమ పుట్టినరోజు సందర్భంగా

# ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**వెలుతురు రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 05:**
బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ గారి జన్మదిన సందర్భంగా కర్మాన్ ఘాట్‌లోని ధ్యానాంజనేయ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు



నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ గురు స్వామి, శివరాజ్ రెడ్డి ,దేవా నాయక్ శివారెడ్డి, జ్ఞానేశ్వర్ ,మని తేజ తదితరులు పాల్గొన్నారు

### హస్తినపురంలో జరుగుతున్న అభివృద్ధి పనులను

# పరిశీలించిన ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి

**వెలుతురు, ఎల్ బి నగర్, డిసెంబర్ 5:**
ఎల్ బి నగర్ నియోజక వర్గం హస్తినపురం డివిజన్ పరిధిలోని జయకృష్ణ ఎంక్లేవ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎల్.బి. నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జయకృష్ణ ఎంక్లేవ్‌లో దాదాపు 3వేల గజాల స్థలంలో దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్విమ్మింగ్ పూల్, షటిల్ కోర్టు,ఇండోర్ జిమ్,ఆఫీస్ నిర్మించడం జరుగుతుందని ఎంఎల్ ఏ సుధీర్ రెడ్డి తెలిపారు. దాదాపు 8 కోట్ల రూపాయల వ్యయ అంచనా వేయడం జరిగిందని ఆయన తెలిపారు,మొదటివిడతగా 5 కోట్ల రూపా



యలు మంజూరు చేయడం జరిగిందన్నారు, ఈ పనులు చాలా నత్తనడకన నడుస్తున్నయని అధికారులపై ఎంఎల్ ఏ ఆగ్రహం వ్యక్తంచేశారు. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న స్విమ్మింగ్ పూల్స్ మరెక్కడా లేవని గుర్తు చేశారు.

ఈ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలన్నారు, ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి. నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రావి నారాయణరెడ్డి కాలనీలో హరితహారం కార్యక్రమంను నిర్వహించిన సిపిఐ నాయకులు

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 5:**
అబ్దుల్లాపూర్ మెట్టు మండలం, రావి నారాయణరెడ్డి కాలనీ పేస్-3 భూ పోరాట కేంద్రంలో 30పిట్ల రోడ్ లో హరితహారం లో భాగంగా మొక్కలను సిపిఐ జాతీయ నాయకులు , మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్ రెడ్డి మొక్కలను నాటి హరితహారం




కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెలికంటి సత్యం, ఆందోజు రవీంద్ర చారి, రత్నాకర్ రావు, ముత్యాల యాదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, సామిడి శేఖర్ రెడ్డి, భూ పోరాట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### -బేగంపేట టిటిఐ ఎసిపి ఎన్. వెంకటేశ్వర్లు




**కాచిగూడ, వెలుతురు డిసెంబర్ 05:** ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బేగం పేట టి టిఐ ఎసిపి ఎన్ వెంకటేశ్వ ర్లు అన్నారు. హైదరాబాద్ కమీష నర్ సి.వి.ఆ నంద్, ట్రాఫిక్ అడిష నల్ సి.పి విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం బాగ్ అంబర్ పేటలోని ఇని స్టిట్యూట్ ఆఫ్ హెూ టల్ మేనేజ్మెంట్ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశం పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ సీపీ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..విద్యార్థులు చిన్న వయసులో డ్రై వింగ్ చేయడం ప్రమాదకరమన్నారు.

సెల్ ఫోన్ డ్రై వింగ్, అతివే గంతో ర్యాష్ డ్రై వింగ్ చేయడం సరి కాదన్నారు. మై నర్ డ్రైవింగ్, స్టాప్ లైన్, రాంగ్ రూ ట్, ట్రిబుల్ రైడింగ్, ఫోన్ డ్రైవింగ్, జీ బ్రా క్రాసింగ్ వాటి పై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిం చారు. ట్రాఫిక్ నిబంధనలపై చిన్న వయసు నుంచే అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. బేగం పేట టిటిఐ ఇన్స్ స్పెక్టర్ వి. రామ చంద ర్ మాట్లాడుతూ.. యువత ఎక్కు వగా ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు కో ల్పోతున్నారని అన్నారు.

రోడ్డు ప్ర మాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అందుకు రహదా రులపై విధిగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచిం చారు.

ఈ కార్యక్రమంలో అంబర్ పేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ లెనిన్ బా బు, ఎస్ఐ. వీరమల్లయ్య, ప్రిన్సిపా ల్ సంజయ్ ఠాకూ ర్, హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ రచన, పునీత్, అయా న్, కృష్ణ, శ్రవణ్ కుమార్, 300 మం ది విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీగా మేకల సాయికిరణ్ రెడ్డి



**మేడిపల్లి, వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో సెక్రటరీగా మేకల సాయికిరణ్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, యూత్ కాంగ్రెస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్

**కూకట్‌పల్లి డిసెంబర్ 5 వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సునీల్ యాదవ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అత్యంత చైతన్యవంతమైన నాయకత్వంలో రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ మరింత బలోపేతం కావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. యువతని ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజ మేలుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.



## పెద్దింటి సత్తెమ్మ సూరారెడ్డిల స్మారకార్థం విద్యార్థిని, విద్యార్థులకు షూస్ బహుకరణ

**వెలుతురు న్యూస్, నూతనకల్ డిసెంబర్ 5:** చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పెద్దింటి సత్యమ్మ సూరారెడ్డిల జ్ఞాపకార్థం వారి కూతుర్లు – అల్లుళ్ళు చిల్పకుంట్ల ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్దులకు స్కూల్ shoes ఇవ్వడం జరిగింది, ఈ కార్య



క్రమంలో సత్తెమ్మ సూరరెడ్డిల మనుమల్లు, మనమరాల్లు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు షూస్ బహుకరణ చేయడం ఎంతో సంతోషం అన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా పసుల అశోక్ యాదవ్‌ని సన్మానించిన మార్కెట్ కమిటీ ఛైర్మన్

**నూతనకల్, వెలుతురు న్యూస్, డిసెంబర్ 5:** నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్



రెడ్డి ఆధ్వర్యంలో పసుల అశోక్ యాదవ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది... ఈ సందర్భంగా తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు అక్రమ అరెస్టు

**- తీవ్రంగా ఖండించిన మాజీ టిఎస్ఎస్సిసిడిసి చెర్మన్ వై.నరోత్తం...**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
మాజీ మంత్రి హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేయడం చాలా అన్యాయమని, ఈ విదంగా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ టిఎస్ఎస్సిసిడిసి



చెర్మన్ వై.నరోత్తం పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను ఈ విదంగా అధికార బలంతో పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా అరెస్ట్ లు చేస్తూ బి ఆర్ యస్ కార్యకర్తలను భయపెట్టాలని చూస్తుందని, దానికి ఎవ్వరు భయపడేది లేదని తెలిపారు. ఇది పూర్తిగా అప్రాజాస్వామికమని, అక్రమ అరెస్ట్ లతో ప్రశ్నిచే గొంతులను ఆపాలని చూడటం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని అన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావుని అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్య

- ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా రేవంత్ రెడ్డి ?
- ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణను రావణకాష్టం చేస్తున్న రేవంత్ రెడ్డి..
- అక్రమంగా అదుపులోకి తీసుకున్న మాజీ మంత్రి హరీష్ రావుని, ఎమ్మెల్యేలు
- వెంటనే విడుదల చేయాలి...
- జహీరాబాద్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావును, ఇతర నాయకులను అక్రమ అరెస్టును సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.
ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా రేవంత్ రెడ్డి ? అని సూటిగా ప్రశ్నించారు. మా పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ళడం కూడా రేవంత్ రెడ్డికి ఇష్టం లేకపోతే మా నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమా ? దానికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణను రావణకాష్టం చేస్తున్న రేవంత్ రెడ్డి, ఏడాది కాలం ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఏడాది కాలం పూర్తి అయిన క్రమంలో తెలంగాణ ప్రజలకు ఏం చేయలేకపోయామని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగలుతూ ప్రజలకు అనునిత్యం అండగా నిలుస్తున్న హరీష్ రావు పై కావాలనే కేసు నమోదు చేసి అరెస్టు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పరిపాలనలో అకృత్యాలు నిత్య కృత్యమయ్యాయి ప్రజా పాలన పేరుతో పాలన అక్రమ నిర్బంధాల పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతల ఇంటికి వెళ్లి అక్రమ అరెస్టులు చేసి, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చునుకుంటే అది మీ భ్రమే. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్బందాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత మంది పుట్టుకొస్తారని తెలిపారు. అక్రమంగా అదుపులోకి తీసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని జహీరాబాద్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ తమ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.






# రంజోల్ రైతు వేదికలో ఘనంగా ప్రపంచ నేల దినోత్సవ వేడుకలు

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ రైతు వేధికలో ప్రపంచ నేల దినోత్సవం పురస్కరించుకొని వ్యవసాయశాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదారాబాద్ వారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు మాట్లాడుతూ భవిషత్ తరాలకు సారవంతమైన నేల అందించాలంటే ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విచ్చల విడిగా రసాయనిక ఎరువులు వాడకుండా సిఫారసు చేసిన మోతాదులోనే వాడాలని తెలిపారు. నేల కోతకు గురి కాకుండా వాలు కు అడ్డంగా దుక్కులు చేసుకోవాలని అదేవిధంగా పచ్చి రొట్ట ఎరువులు సాగుచేసి కలియ దున్నుకోవాలని సాధారణ ఎరువులతో పాటు సూక్ష్మ పోషకాలు అందించే ఎరువులు కూడా వాడాలని తెలిపారు ఇక్కడ శిక్షణ పొందుతున్న ఉద్యాన కళాశాల విద్యార్థులు వారిక్ కేటాయించిన రైతు పొలాల్లోని మట్టి నమూనాల సేకరణ తో పాటు చుట్టూ పక్కల రైతు పొలాల్లోని మట్టి నమూనాలు సేకరించి మాకు ఇవ్వాలని దానికి కొరకు ఏర్పాట్లు చేస్తామని శాస్త్రవేత్త డాక్టర్ శంకర్ హామీ ఇచ్చారు.

అనంతరం కొండలక్ష్మన్ ఉద్యాన కళాశాల, మల్లారెడ్డి ఉద్యాన కళాశాల విద్యార్థులు ప్రపంచ నేల దినోత్సవం పురస్కరించుకొని రంజోల్ గ్రామంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నేల సంరక్షణ నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జయశంకర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు శుక్రూత్ కుమార్, శంకర్ రాజమని ఏరువాక కేంద్రం సంగుపట శాస్త్రవేత్త సరిత, జహీరాబాద్ మండల వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్, వీరేందర్, విద్యార్థులు, రైతులు ఎల్లారెడ్డి, మల్లారెడ్డి, రాములు, రాజు, నాగిరెడ్డి, మోహన్, మల్లేష్, మోహనరెడ్డ్, మోయేజ్, ఫిరోజ్, భీమ,శంకర్, సంజీవ రెడ్డి, నారాయణ రెడ్డి, జగన్, మూర్తి, ఆఫ్చల్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరేష్ గౌడ్

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి పోటీచేసిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ గౌడ్ 6 వెయ్యిల ఓట్ల తేడాతో ఘన విజయం సాధించి జిల్లా కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

యువజన కాంగ్రెస్ విభాగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ ఎన్నికయ్యారు. బుధవారం రాత్రి విడుదలైన ఫలితాలలో 6



వేల మెజార్టీతో గెలుపొందారు. గత రెండు నెలల క్రితం ఆన్లైన్ విధానంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగాయి. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందడంతో యువజన కాంగ్రెస్ నాయకులు బాణసంచాలు పేలుస్తూ మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి నరేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా విజయం సాధించిన నరేష్ గౌడ్‌కి నియోజకవర్గ ఇంచార్జ్ డా ఆగమ చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్విర్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ముల్తానీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి పలువురు నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఔన్నత్యం కోసం పనిచేసి భవిషత్తులో మరిన్ని పార్టీ, నామినేటెడ్ పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# మార్కెట్ హమాలీలకు వయో పరిమితిని ఎత్తి వేయాలి

**నెమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్**

**వెలుతురు న్యూస్, సూర్యాపేట డిసెంబర్ 5:** వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మికులకు పెట్టిన 55 ఏండ్ల వయో పరిమితిని ఎత్తి వేయాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మికులతో మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మికులకు 55 ఏండ్ల వయస్సు వరకే హమాలీ పని చేయాలని పరిమితిని పెట్టడం అన్యాయమని, వెంటనే దానిని ఎత్తి వేయాలని నెమ్మాది మార్కెట్ పాలక వర్గాన్ని డిమాండ్ చేశారు.

మార్కెట్ లో ఎగుమతి దిగుమతి చేసే హామాలీలను నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పిఎఫ్, ఇఎస్ఐ వర్తింప చేయాలని, ఆరోగ్య భీమా, ప్రమాద భీమా, గుర్తింపు కార్డులు, విశ్రాంతి భవనం, మార్కెట్ లో ప్రాథమిక ఆరోగ్య




కేంద్రం, మహిళా స్వీపర్లు, డబ్బా వాళ్ళకు, రవాణా చార్జీలు చెల్లించాలని, వయస్సుతో నిమిత్తం లేకుండా ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ఉచితా క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని నెమ్మాది డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హమాలీ యూనియన్ అధ్యక్షుడు లింగా నాయక్, దస్రు నాయక్, శంకర్, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**సూర్యాపేట డిసెంబర్ 5,వెలుతురు న్యూస్:**
తెలంగాణ ప్రజలు ప్రజా పాలనతో ఎంతో సంతోషంగా ఉన్నారని పిసిసి కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ప్రజలు మోసపోయారని అన్నారు. పది సంవత్సరాలు నిరంతర పోరాటం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.

ఉచిత బస్సు, 500 రూపాయలకే గ్యాస్ పథకం, 10 లక్షల ఆరోగ్యశ్రీ కార్డు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకాలు ఇలా ఎన్నో పథకాలు ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది అని అన్నారు. ముందు ముందు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజల కోసమే పని చేస్తుందని చెప్పారు. ప్రతి గ్రామంలో, ప్రతి జిల్లాలో ఈరోజు ప్రజాపాలన విజయోత్సవాలు సంతోషంగా ప్రజలు జరుపుకుంటున్నారని తెలిపారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి ఏ ప్రభుత్వం చేయని రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, అధికార ప్రతినిధి చకిలం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు తండు శ్రీనివాస్ యాదవ్, అబ్దుల్ రహీం, కౌన్సిలర్లు ఎలిమినేట్ అభినయ్, బాలు గౌడ్, గండూరి రమేష్, అనంతుల యాదగిరి, వేములకొండ పద్మ, రాపర్తి శ్రీను, కాంగ్రెస్ నాయకులు చెంచల శ్రీనివాస్, రావుల రాంబాబు, కుమ్మరి కుంట్ల వేణు, కోడి సైదులు, అన్నమయ్య రాము, సిద్ధిక్, పెన్ పహాడు మండల అధ్యక్షులు సురేష్, తండు రమేష్, రుద్రంగి రవి, గాజుల రంబాయమ్మ, చంద్రశేఖర్, వేణుగోపాల్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్, వెలుతురు డిసెంబర్ 05:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహాకి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని వారి స్వగృహంలో మంత్రి దామోదర రాజనర్సింహని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వైద్య శాఖలో తనదైన ముద్రను వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రికి బర్తడే విశేష్ తెలిపిన మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్...

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని ఆయన స్వగృహంలో మంత్రి దామోదరని



కలిసి పుష్పగుచ్ఛమిచ్చి పుట్టినరోజు విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకి సేవ చేయాలన్న సంకల్పం మరింత పెరగాలని ఆశిస్తున్నా'అని మహమ్మద్ తన్వీర్ పేర్కొన్నారు. భగవంతుడి దీవెనలతో మీరు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరారు.

## మంత్రి దామోదర రాజనర్సింహాకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు

**సంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 05:** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర & సాంకేతిక శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి పుట్టిన రోజు సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు దామన్న ను వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది.



## ఘనంగా రాష్ట్ర మంత్రి జన్మదిన వేడుకలు

### - పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని ఆయన స్వగృహంలో మంత్రి దామోదరని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి పుట్టినరోజు విషెస్ తెలిపారు.

ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ ఉమ్మడి జిల్లా నుంచి



మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వైద్యశాఖలో తనదైన ముద్రను వేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర మంత్రిగా జిల్లా ఇన్చార్జి మంత్రిగా ప్రజా సేవలకు కృషిచేసి ప్రజల ఆశీర్వాదాలు పొంది నిండు నూరేళ్ల జీవించాలని ఆ భగవంతునితో కోరుకున్నట్లు ఉజ్వల్ రెడ్డి ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### - బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి

**మునుగోడు వెలుతురు డిసెంబర్ 05:** మునుగోడు మండల కేంద్రంలోని శక్తి కేంద్రం ఇన్చార్జి లా సమావేశం మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు నల్లగొండజిల్లా కు వస్తున్న ముఖ్యమంత్రి జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే జిల్లాకు రావాలని డిమాండ్ చేశారు .తెలంగాణ రాష్ట్రంలో భారాస.కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యాని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల



ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం.బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు. నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య ( బొబ్బిలి). సీనియర్ నాయకులు బొల్గురి రమేష్.కంబంపాటి నర్సింహ.పర్సె అంతిరెడ్డి. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్.దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య.మండల పార్టీ ఉపాధ్యక్షులు బొలుగూరి కృష్ణ శంకర్.ఏర్పుల క్రాంతి కుమార్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్ కొండ మల్లేష్ యువ మోర్చా మండల అధ్యక్షులు కారంగు సాయికుమార్ పోలే వెంకటేశ్వర్లు. పెరుమాళ్ళరాము పగిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాల మల్లేష్ మృతి వ్యవసాయకార్మిక ఉద్యమానికి తీరని లోటు

### బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 05:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క బాల మల్లేష్ అకాల మరణం వ్యవసాయ కార్మిక ఉద్యమానికి, ఉపాధి హామీ కూలీల పోరాటాలకు తీరని లోటని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు.

బుధవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో బికెయంయు జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలమల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ఎర్రజెండా పోరాటాలకు, సిద్ధాంతాలకు ఆకర్షితులైన బాలమల్లేష్ విద్యార్థి సంఘంలో చేరి సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థి ఉద్యమాల్లో క్రియాశీలకంగా పనిచేసి రాష్ట్రస్థాయికి ఎదిగి అనేక సమరశీల ఉద్యమాలు నడిపారని గుర్తు చేశారు.

యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా, సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గా పని చేసి యువజన ఉద్యమాలతో పాటు అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలం కోసం ప్రభుత్వ భూములను ఆక్రమించి పేదలకు ఇంటి స్థలాలను ప్రభుత్వం నుండి ఇప్పివ్వడంలో అగ్రభాగానా నిలిచారని అన్నారు




ఇదేకాకుండా జిల్లాలో సిపిఐ పార్టీని, ప్రజా సంఘాలను బలోపేతం చేయడానికి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఉపాధిహామీ కూలీల పెండింగ్ బిల్లుల విడుదల కోసం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల కూలి రేట్లు పెంచాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అనేక ఉద్యమాలకు సారధ్యం వహించారని వారి పోరాటాలు మరువలేని అన్నారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎదిగిన 3 నెలల్లోనే అతి చిన్న వయసులో బాల మల్లేష్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని, బాల మల్లేష్ ఆశయాలను ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చినారు.

ఈ కార్యక్రమంలో బి కె యం యు జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి వెంకటస్వామి, దరిపల్లి అంకుస్ సహాయ కార్యదర్శి విలాసాగరం అంజయ్య, ఎగుర్ల మల్లేశం, గట్టు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకులు అప్పులతో అప్పగించిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభాలను ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేరుస్తున్నాం : ఎమ్మెల్యే మక్కన్ సింగ్

**గోదావరిఖని, డిసెంబర్ 5, (వెలుతురు):** గత పాలకులు అప్పులతో అప్పగించిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభాలను ఎదుర్కొంటూ ప్రజల కిచ్చిన వాగ్దానాలు వెరవేర్చుతూ విజయం దిశగా పయనిస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, తెలిపారు.

గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లిలో జరిగిన ముఖ్యమంత్రి సభకు లక్షకు పైగా జనం హాజరై విజయవంతం చేసినందుకు జిల్లా అధ్యక్షునిగా జిల్లా ప్రజలకు, రామగుండంనుండి 18 వేలకు పైగా ప్రజలు సభకు హాజరై నందుకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 7500 వేల కోట్లను అప్పులను అధికమించుతూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రైతులకు 31 వేల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరిసాగు చేసి, రైతులు పండించిన ప్రతి గింజకు డబ్బులను పొంది రైతులు ఆర్థికంగా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఉద్యోగ కల్పనలో ఈ సంవత్సరం 60 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని, రామగుండం నియోజకవర్గంలో పత్తిపాక రిజర్వాయర్,పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసుకొనున్నామని అవి పూర్తి అయితే పత్తిపాకతో 19 వేల ఎకరాలకు, పాలకుర్తితో 15 వేల



ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుందని ఎమ్మెల్యే వెల్లడించారు.

100 కోట్లతో అంతర్గంలో 27 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, నర్సింగ్ కాలేజ్ సాధించుకొని నర్సింగ్ లో అడ్మిషన్ కు కూడా పూర్తి అయ్యాయని, బిల్డింగ్ కు 26 కోట్లు తెచ్చామని తెలిపారు. 60.కోట్లతో సర్వీస్ రోడ్లు, యు జి డి, ల నిర్మాణాలు చేపట్టానున్నమని, సింగరేణితో గోదావరిఖని చౌరస్తాలో 17 కోట్లతో కమర్షియల్ షాపింగ్ మాల్ ను కూడా త్వరలోనే నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జే ఎన్ టి యు సి, నుండి ఫైవ్ ఇంక్లైన్ వరకు ఫోర్ లైన్ రోడ్లు, ఫైవ్ ఇంక్లైన్ నుండి పాత లేవెన్ ఇంక్లైన్ రోడ్డు గుండా మంథని వరకు ఫోర్ వీలర్ వెళ్ళేవిధంగా రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగు తుందని తెలిపారు. రానున్న రోజుల్లో రామగుండాన్ని సుంద రంగా తీర్చిదిద్దనున్నామని వెల్లడించారు. ఈ విలేఖరుల సమా వేశంలో రామగుండం నగర మేయర్ భంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, ముస్తఫా ముస్తఫా, సనా ఫక్రిద్దీన్,నాయకులు తిప్పరపు శ్రీనివాస్, మారెళ్ళి రాజిరెడ్డి,గట్ల రమేష్, దీటి బాల రాజు, తిరుపతి, యుగేందర్,ఉల్లంగుల రమేష్, బొమ్మక రాజేష్, కళ్యాణి సింహాచలం, పాల్గొన్నారు.

## అధికారం కోసం గ్యారంటీల గారడి చేసింది : కాంగ్రెస్ ప్రజా పాలన ఫెయిల్

- 6గ్యారంటీలు, హామీలతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది..
- వేలకోట్ల రైతు భరోసా ఏగనామం పెట్టింది..
- రైతు భరోసా ఇవ్వకుండా, అరకొర రుణమాఫీ చేసి రైతు పండుగ పేరిట డ్రామాలు చేస్తుంది.
- కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు...
- ఏం ఉద్ధరించారని సంబరాలు విజయోత్సవాలు...?
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 05:** కాంగ్రెస్ ఏం ఉద్ధరించిందని సంబరాలు, విజయోత్సవాలు చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. బిజెపి పోరుబాట ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున మానకొండూర్, హుజురాబాద్ నియోజకవర్గాల సభలు ఆయా నియోజకవర్గాల కోఆర్డినేటర్ లు కరివేద మహిపాల్, అలివేలు సమ్మిరెడ్డి , ఎర్రబెల్లి సంపత్ రావు, పుప్పాల రఘు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా సభల కు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు.

ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..?

80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..?

6 గ్యారెంటీల పేరుతో మోసం చేసినందుకా! ఆడబిడ్డలకురూ .2500 ఇచ్చినందుకా..?

నిరుద్యోగులకు భృతి 4016 ఇచ్చినందుగా .? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా..?

రైతులందరికీ రుణ మాఫీ చేసినందుకా..? పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినందుకా..?అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుంద్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియంచేస్తూ వేడుకలు



చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్‌కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంత మందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయ వంచన పాలన,



మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్య దర్శి కరివేద మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి,జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర, మానకొండూరు మండల అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పానీ తిరుపతి, రాష్ట్ర నాయ కులు సొల్లు అజయ్ వర్మ, మానకొండూరు మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, గన్నేరువరం మండల అధ్యక్షుడు నగులూరు శంకర్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ దొంగల రాములు తదితరులు పాల్గొన్నారు. హుజు రాబాద్ నియోజకవర్గ సభలో మహిళ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి, రాష్ట్ర జిల్లా బాధ్యులు ముత్యంరావు, జే ల్లి సుధాకర్ , విద్యాసాగర్ రెడ్డి, బింగి కరుణాకర్, నరసింహ రాజు, శోభన్ బాబు, కేసరి శేషయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, నియోజకవర్గ మండల అధ్యక్షులు గంగిశెట్టి రాజు, రాముల కుమార్, జీడి మల్లేష్, సంపత్ రావు, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కట్కూరి అశోక్ రెడ్డి లతోపాటు వినయ్, కొండల్ రెడ్డి, మాజీ సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్

# అప్రజాస్వామికం

**- పీఏసిఎస్ చైర్మన్ స్రవంతి రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:** రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలపై నిరంతరం ఎండగడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు అండగా నిలుస్తూ రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన విషయాన్ని ప్రజలకు కూలంకషంగా వివరిస్తున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును ఏ విదంగానైన వేధింపులకు గురిచేసి అక్రమ కేసులను పెట్టి ప్రజల గొంతుక అయిన హరీష్ రావును అసెంబ్లీకి రాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వేధించడనికి నానా రకాల ప్రయత్నాలు చేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ స్రవంతి రెడ్డి తెలిపారు. లాగచర్లలో ఫార్మా పరిశ్రమను వ్యతిరేకిస్తున్న ప్రజలకు అండగా నిలిచి పోరాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని కూడా అక్రమంగా నిర్బంధించి జైలుకు పంపడం కూడా ప్రభుత్వ పాలన విఫలం కిందికే వస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ అమలు అయ్యేవరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో ప్రజల పక్షాన నిలబడి పోరాడతే ఎక్కడ ప్రభుత్వం వైఫల్యాలు బయటపడతాయనే భయంతో రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులకు పునుకుందని పిచారేగడి సహకార బ్యాంక్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి అన్నారు.

### అనారోగ్యంతో ఉన్న ఏఐటియుసి నాయకుడు

## గట్టయ్యను కలిసిన సింగరేణి చైర్మన్ బలరాం

**గోదావరిఖని, డిసెంబర్ 5, (వెలుతురు):** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ పూర్వ అద్యక్షులు వై.గట్టయ్య, ను బుదవారం రాత్రి సింగరేణి సి అండ్ ఎండీ బలరాం, కలిశారు. గతంలో ఏఐటీయూసీ అధ్యక్షులుగా



పనిచేసి కార్మికుల్లో, ఏఐటీయూసీ యూనియన్‌లో మంచి గుర్తింపు పొందిన నాయకునిగా ఉన్న వై గట్టయ్య గత కొంత కాలంగా అనారోగ్యం బారినపడి యూనియన్ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం,రాత్రి పది గంటల సమయంలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం స్వయంగా గట్టయ్య ఇంటికి వెళ్ళి పరామర్శించారు. గట్టయ్యతో కాసేపు ముచ్చటించిన సి అండ్ ఎండీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గట్టయ్య ఇంటికి వెళ్లిన వారిలో సి అండ్ ఎండీ వెంట రామగుండం రీజియన్ కు చెందిన ముగ్గురు జియం లతో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది

**మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,**

**అరెస్టు ఖండించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుకోరుకంటి చందర్**



**గోదావరిఖని, డిసెంబర్ 5, (వెలుతురు):** రాష్ట్రం లో రాక్షస పాలన నడుస్తోంది... ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్ కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఉల్టా కేసు బనాయించారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరిష్ రావునల పై, బి ఆర్ ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారని అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కి తరలిస్తున్నారని వారి అరెస్టులను ఖండిస్తున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, తెలిపారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు కౌశిక రెడ్డి ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారని అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు రేవంత్ రెడ్డి, సర్కార్ పాల్పడుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూన్న రేవంత్ రెడ్డి, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. అక్రమ కేసులకు పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ సమాజమే తగిన బుద్ధి చెబుతుందన్నారు.

అన్యాయంగా అరెస్టు చేసిన మాజీ మంత్రి హరిష్ రావు ఎమ్మెల్యే కౌశిక రెడ్డి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### భారత రైల్వేలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో

## కార్మికులు డిఎంఆర్ కేస్ వైపే మొగ్గు

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 05:** భారతదేశవ్యాప్తంగా రైల్వే శాఖలో జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో బి ఎం ఎస్ అనుబంధ సంఘమైన దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం ( డి ఎం ఆర్ కే స్) వైపు కార్మికులు మొగ్గు చూపుతున్నారని బి ఎం ఎస్ నేతలు తెలిపారు .గురువారం రోజున బి ఎం ఎస్ నేతలు కరీంనగర్ లో మాట్లాడుతూ సికింద్రాబాద్ డివిజన్లోని కరీంనగర్ కార్మికులందరూ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం మేనిఫెస్టోకు ఆకర్షితులవుతున్నారన్నారు. ఎస్ సి, ఎస్ టి , ఓబీసీ అసోసియేషన్, ఆర్ కె టి ఎ, ఏఐఆర్టియు, ఎస్ సి ఎస్ ఆర్ టీ ఏ, రైల్వే ఇంజనీరింగ్ ఫెడరేషన్, ట్రైన్ కంట్రోల్ మేనేజర్ అసోసియేషన్




మద్దతుతో దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం దూసుకుపోతుందని, కచ్చితంగా సంఘం ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ నేతలు రైల్వే నాయకులు జడ్ డబ్ల్యూ సి మెంబర్ బొమ్మనవేని చంద్రమౌళి, డివిజన్ అసిస్టెంట్ ప్రెసిడెంట్ పోతరవెన కుమారస్వామి, బూర్ల తిరుపతి, కొత్త శ్రీనివాస్ లను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, కరీంనగర్ జిల్లా నాయకులు పసుల శ్రవణ్ ,తొర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా గురుకుల వసతిగృహాలలోని సమస్యలను పరిష్కరించేంతవరకు బిఆర్ఎస్వి గురుకుల బడిబాట, పోరుబాట ఆగదు

**- గురుకుల బడిబాట పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్**




**గోదావరిఖని, డిసెంబర్ 5, (వెలుతురు):** పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం లోని గోదావరిఖని రామగుండం పట్టణం, పాలకుర్తి మండలం వసతి గృహాలను పెద్దపెల్లి జిల్లా బడిబాట ఇన్చార్జి చుక్క శ్రీనివాస్ , బిఆర్ఎస్వి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజుల శివ పరిశీలించారు. అనంతరం వారుబ మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గం గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీలోని ఎస్సీ బాలల వసతి గృహం , పద్మవతి కాలనీలోని ఎస్సీ బాలికల వసతిగృహం , పాలకుర్తి మండలంలోని జయ్యారం గ్రామంలో ఎస్సీ బాలల వసతి గృహం ఈ వసతి గృహాలకు సొంత భవనాలు లేవు , వంట గదులు లేవు వంట సిబ్బంది కూడా సరిపోవడం లేదనీ తరగతి గదులను వంట రూములుగా నిర్వహిస్తున్నారని వంట గదిలో నాణ్యమైన సరుకులు లేవన్నారు. మార్కండేయ కాలనీలోని ఎస్సీ బాలల వసతి గృహంలో బాత్రూములకు డోర్ లు లేవని , వసతిగృహ పరిసరాలు పరిశుభ్రంగా లేవని , కొత్త మెనూ పాటించడం లేదని , చలి తీవ్రత ఉన్నా కూడా బ్లాంకెట్స్ ఇవ్వడం లేదని , కొన్ని హాస్టల్లో వార్డెన్స్ అందుబాటులో ఉండడం లేదన్నారు. రామగుండం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాల కళాశాల పరిశీలించడానికి అనుమతించలేదు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పరిశీలించడానికి అనుమతించలేదు, కానీ కొంతమంది విద్యార్థులు మమ్మల్ని చూసి కిటికీల నుండి వారి సమస్యలను వివరించారు , సొంత భవనాలు ఉన్నప్పటికీ వసతి గృహ పరిసరాల్లో పాములు తేళ్లు ఇతర విషపురుగులు తిరుగుతున్నాయి.

పిల్లలు సాయంత్రం పూట ఆడుకునే సమయంలో ఏ విషపురుగు ఎవరిని కరుస్తుందో అని భయంతో ఆటలు ఆడుకోవడానికి భయపడుతున్నారు , షూలు రాలేదు , బ్లాంకెట్స్ కొంతమందికి ఇచ్చారు కొంతమందికి ఇవ్వలేదు , ఇలా పిల్లలు రకరకాల సమస్యలు చెప్పుకుంటూ బాధపడుతున్నారు , రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని విద్యాశాఖ మంత్రిని , సంక్షేమ శాఖల మంత్రిని నియమించి గురుకుల వసతిగృహాలను రాష్ట్ర మంత్రులు స్థానిక ఎమ్మెల్యేలు వారి వారి పరిధిలో గురుకుల వసతి గృహాలను సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు ధైర్యం చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తా ఉన్నాం. లేనిపక్షంలో గురుకులపాట కార్యక్రమం ద్వారా గురుకుల వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించే అంతవరకు కూడా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం పక్షాన పోరాటం చేస్తా ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం ఈ కార్యక్రమంలో రామగుండం పట్టణ సీనియర్ నాయకులు వలియోద్దీన్ , పెద్దపెల్లి జిల్లా టిఆర్ఎస్వి నాయకులు ఉప్పు శివకుమార్ పటేల్ , నాయిని అన్వేష్ , తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

### శ్రీఅయ్యప్ప దీక్ష స్వీకరించిన అఖిల భారతీయ

## అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి



**గోదావరిఖని, డిసెంబర్ 5, (వెలుతురు):** ఎన్ టి పి సి టౌన్ షిప్ వైకుంఠపురం లోని శ్రీఅయ్యప్ప స్వామి, దేవాలయంలో గురువారం, బ్రహ్మశ్రీ శ్రీ రాంపల్లి వామన శర్మ ,దివ్య కరములచే అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి శ్రీహరి హర పుత్రుడు శ్రీఅయ్యప్ప స్వామి వారి మండల కాల మాల ధరించి దీక్ష ప్రారంబించారు . అలాగే ఇక్కడ అయ్యప్ప మండల కాల దీక్ష పూర్తి చేసిన స్వాములకు ఈవార్షికం లో తొలి ఇరుముడిని అర్చకులు శ్రీరాంపల్లి వామన శర్మ, కట్టారు, అనంతరం చంద్ర గురు స్వామి, ఆధ్వర్యంలో స్వాములు శబరిమలై దర్శనానికి బయలు దేరారు. జీవులన్నిటిలోను దేవుడున్నాడనే భావంతోనే జీవులన్నిటిని 'స్వామి' అని పిలవాలి అని వేదములు, ఉపనిషత్తులు, భగవద్గీత, అనేక గ్రంధాలు జీవులన్నిటిలోను దేవుడున్నాడనే ప్రస్తావన ఉందని అఖిలభారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, ఈసందర్భంగా అన్నారు.ముక్త కంఠంతోచెప్పిన ఈమాటలను నిజం చేసి చూపింది. అయ్యప్ప భక్తులే అని పేర్కొన్నారు.

భగవంతుడే జీవరాశులన్నిటిలోను ఉన్నాడనే భావంతోనే అయ్యప్ప దీక్షను తీసుకోవాలి అని అన్నారు. అయ్యప్పదీక్షలో పేరు చివర "స్వామి" అనే పదాన్ని చేర్చి పిలవడం అయ్యప్ప దీక్షా సంప్రదాయంలో ఒక గొప్ప విషయం అని జనగామ తిరుపతి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పోలినేని సంపత్ రావు,వేగోలపు ప్రభాకర్, గురుస్వామి, శేషు గురు స్వామి, వీరప్పన్ స్వామి ,కార్తీక్ స్వామి, కృష్ణ, స్వాములు పాల్గొన్నారు.

## ఫోటో వీడియో గ్రాఫర్లకు నూతన కెమెరాలపై అవగాహన



**గోదావరిఖని, డిసెంబర్ 5, (వెలుతురు):** పెద్దపల్లి జిల్లా రామగుండం, ఎన్టిపిసి ,ఎఫ్ సి ఐ, అంతర్గాం ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల సంయుక్తంగా ఫ్యూజి ఫిల్మ్ కంపనీ ఆధ్వర్యంలో స్థానిక అయాన్స్ (సాయి లీల) బ్యాంకెట్ హాల్‌లో ఆర్ట్ ఆఫ్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ఫ్యూజి ఫిల్మ్ కంపనీ మెంటర్ ఎస్.కె హుస్సేన్, నూతన కెమెరాలు, బిజినెస్ డెవలప్మెంట్ పై అవగాహన కల్పించారు. అనంతరం మోడల్‌తో ఫోటో షూట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,సిరి రవి, పెద్దపల్లి జిల్లా ఫోటో & వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇర్ఫాన్, ఉమ్మడి వరంగల్ జిల్లా & ఉమ్మడి కరీంనగర్ కుటుంబ భరోసా ఇంచార్జి సూరి బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్‌లి , జిల్లా సలహాదారులు మోదంపల్లి రామస్వామి, రామగుండం అసోసియేషన్ అధ్యక్షులు అర్జునపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి గుమ్ముల నవీన్,కోశాధికారి మెండె శంకర్,ఫ్యూజి ఫిలిం కంపెనీ ప్రతినిధులు సత్య, రూపేష్ ,కళ్యాణ్ లతోపాటు సుమారు 150 మంది ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన సభను విజయవంతం : మాలలకు నాయకుల కృతజ్ఞతలు

**గోదావరిఖని, డిసెంబర్ 5, (వెలుతురు):** డిసెంబర్ 1న జరిగిన మాలల సింహగర్జన సభను విజయవంతం చేసిన మాలలకు తెలంగాణ ఎంప్లాయిస్ అసోషియేషన్ మాల సంఘం నాయకులు ఎరుకల లక్ష్మణ్ రావు, నంది నరేష్ ధన్యవాదాలు తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాలలను కించపరుస్తూ మాదిగలు దుష్ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. రిజర్వేషన్లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారమే జరుగాలన్నదే తమ పోరాటమని తెలిపారు.

మాలలు ఆర్థికంగా ముందుభాగన ఉన్నారని మాదిగలు ప్రచారం చేస్తున్న దాంట్లో నిజం లేదని ఇప్పటికే 12 శాతం వెనుకబాటుకు మాలలు ఉన్నారని తెలిపారు. మాదిగలు, మాలలు అన్నదమ్ముల మాదిరిగా రిజర్వేషన్ ల పెరుగుదల దల కోసం, రాజ్యాధికారం కోసం పోరాటం చేద్దామని అన్నారు. అలాగే అంబేద్కర్ వర్ధంతి సభ సందర్భంగా శుక్రవారం గోదావరిఖని చౌరస్తాలోని జాతీయ మాల మహానాడు కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించన్నామని తెలిపారు.

ఈ విలేఖరుల సమావేశంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోషియేషన్ మాల సంఘం నాయకులు అందుగుల రాజేష్, నంది నాగేశ్వర్,పిట్టల వెంకటి,దాసరి కిష్టయ్య, నూకల మొండయ్య, ఎరుకల లింగమూర్తి, పాల్గొన్నారు.

## ప్రయాణికులకు రైల్వే తీపికబురు

**జనరల్ బోగీలను పెంచనున్న సౌత్ సెంట్రల్ రైల్వే**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్):** ఎక్స్ప్రెస్, సూపర్ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు రెండే జనరల్ కోచ్ లు ఉన్న రైళ్లలో ఆ సంఖ్యను నాలుగుకు చేరుస్తున్నట్లు పేర్కొన్నారు. అవి కూడా ఆధునిక పరిజ్ఞానం కలిగిన ఎల్.హెచ్.బి కోచ్ లు ఉంటాయని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. జోన్ పరిధిలోని 21 జతల రైళ్లకు అదనగా 80 ఎల్.హెచ్.బి బోగీలను అందుబాటులోకి తీసుకొస్తామన్న సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు. రైళ్లలో పేదలు ప్రయాణించే జనరల్ బోగీల రూపం కూడా మారబోతున్నది. ఇన్నాళ్లు రైళ్లలో పాతకాలం నాటి సాధారణ బోగీలే ఉన్నాయి. చాలా రైళ్లలో రెండే బోగీలు ఉండటంతో పేద ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దాని కారణంగా జనరల్ బోగీల సంఖ్యను పెంచేందుకు రైల్వేబోర్డు కార్యాచరణ ప్రారంభించింది. కొత్తగా వస్తున్న జనరల్ బోగీలను ఎల్.హెచ్.బి పరిజ్ఞానంతో తయారుచేసినవి ప్రవేశ పెడుతున్నారు.




పాత తరం ఐసీఎఫ్ బోగీల్లో 90 సీట్లు ఉంటే.. ఎల్.హెచ్.బి బోగీల్లో సీట్ల సంఖ్య 100 ఉంటాయి. ఇందులో ఎక్కువ మంది ప్రయాణించే అవకాశం ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు సైతం తక్కువ నష్టం ఉంటుందంటున్న రైల్వే అధికారులు. ఏసీ, స్లీపర్ క్లాస్ లలో మాత్రమే ఎల్.హెచ్.బి బోగీలను రైల్వే శాఖ ప్రవేశపెడుతూ వచ్చింది. కానీ తాజాగా ఇప్పుడు జనరల్ క్లాస్ లలో ఎల్.హెచ్.బి కోచ్ లను అందుబాటులోకి ఇస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే. ఇప్పటికే జోన్ పరిధిలో 19 ఎక్స్ ప్రెస్ రైళ్లకు ఎల్.హెచ్.బి కోచ్లను 66 కోచ్లను ప్రవేశపెట్టారు. గౌతమి, దక్షిణ్, నారాయణాద్రి తదితర ఎక్స్ప్రెస్ రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి జనరల్ కోచ్ లు వచ్చాయి.

రైల్వేశాఖ దేశవ్యాప్తంగా 370 రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి బోగీలను దశలవారీగా జత చేస్తోందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఫలితంగా రోజూ అదనంగా 70 వేల మంది ప్రయాణికులు జనరల్ బోగీల్లో ప్రయాణించేందుకు ఆస్కారం ఉంటుంది. సాధారణ ప్రయాణికులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

## సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట.. మహిళ మృతి

**హైదరాబాద్,డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్):** హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా బుధవారం అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. ప్రీమియర్ షో సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) తీవ్రంగా గాయపడ్డాడు. పరిమితికి మించి ప్రేక్షకులు థియేటర్‌కు రావడంతో పోలీసులు లాఠీ చార్జ్ చేయవల్సి వచ్చింది. తొక్కిసలాటలో తల్లీకొడుకు స్పృహ కోల్పోయారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద అర్ధరాత్రి పరిస్థితి అదుపు తప్పింది. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందగా.. కొడుకు పరిస్థితి విషమంగా ఉంది. దీనికి సంబంధించి అనేక వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారాయి. వీడియోలో ప్రేక్షకులు థియేటర్ ప్రాంగణాన్ని ముంచెత్తడం కనిపిస్తుంది. ఈ ఘటనలో బాలుడు శ్రీతేజ్ స్పృహ తప్పిపడిపోవడం కనిపిస్తుంది. పోలీసు అధికారులు బాలుడిని తీసుకొచ్చి, CPR చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో బాలుడి ఛాతిపై చేతులతో సీపీఆర్ చేసి, బాలుడి చేతులు, కాళ్ళను రుద్దడం వంటివి చేశారు. అనంతరం బాలుడిని బేగంపేట్ కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## ఎస్సై హరీష్ ఆత్మహత్య ఘటనలో యువతిని అదుపులోకి..

హైదరాబాద్,డిసెంబర్ 5 (వెలుతురు న్యూస్): ములుగు జిల్లాలో ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్యలో ట్విస్ట్ చోటు చేసుకుంది. హరీష్ ఆత్మహత్య ఘటనలో యువతిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఏడు నెలల కిందట హరీష్‌కు ఓ యువతి అనుకోకుండా ఫోన్ చేయగా, మాటామాటా కలిసి.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరూ చాట్ చేసుకునేవారు. హైదరాబాద్లో చదువుకునే ఆమె వారంలో రెండు రోజులు వాజేడుకు వచ్చి ఉండి వెళ్లేది.. కొంతకాలానికి యువతి బ్యాగ్రౌండ్ వెరిఫై చేయగా.. తను వేరే వాళ్లతో చనవుగా ఉన్నట్లు హరీష్ గుర్తించాడు. దీంతో తన ప్రవర్తన నచ్చక దూరంపెట్టాడు ఎస్సై. ఆపై వేరే యువతితో పెళ్లికి సిద్ధమైయ్యాడు. విషయం తెలుసుకున్న యువతి తనను పెళ్లి చేసుకోవాలని హరీష్ వెంటపడింది.

దీనికి హరీశ్ ఒప్పుకోకపోవడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చెబుతాననంటూ బెదిరించింది. అధికారులకు తెలిస్తే పరువుపోతుందని మనస్తాపంతో హరీష్ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ కుమారుడి మృతికి ఆ యువతే కారణమంటూ హరీశ్ తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో, ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డిసెంబర్ 2వ తేదీ ములుగు జిల్లాలోని ముళ్లకట్ట సమీపంలోని ఓ రిసార్ట్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని వాజేడ్ ఎస్ఐ హరీశ్ బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తొలుత ప్రచారం జరిగింది. ఏటూరు నాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అనుమానాలకు దారి తీసింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఉన్నత అధికారులు విచారణ చేసి అసలు నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు.

## షిండే శఖం ముగిసింది.. ఆయన మళ్లీ సీఎం కాలేరు

### సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు

**ముంబై, డిసెంబర్ 5 (వెలుతురు):** ఏక్‌నాథ్ షిండేని బీజేపీ ఇన్ని రోజులూ ఉపయోగించుకుందని.. ఇప్పుడు మాత్రం పక్కకు నెట్టేసిందని వ్యాఖ్యానించారు. 'షిండేని బీజేపీ పావులా వాడుకుంది. ఇప్పుడు పక్కకు నెట్టేసింది. ఇక షిండే శకం ముగిసింది. ఆయన మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరు. ఆయన అవసరం కూడా బీజేపీకి లేదు. అవసరమైతే షిండే పార్టీని కూడా బీజేపీ విచ్ఛిన్నం చేయగలదు. ఇది ప్రధాని మోదీ రాజకీయ పంథా' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహాయుతికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారని రౌత్ అన్నారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమవుతోందన్నారు. అది ఇవాళ కాకపోయినా తర్వాతైనా బయటకి వస్తుందని చెప్పుకొచ్చారు. బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఫడ్నవీస్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివరకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.

## జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

### 11మందికి చోటు... ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు

**రాంచి, డిసెంబర్ 5 (వెలుతురు):** జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎమ్ఎమ్ నేత హేమంత్ సొరేన్ గతవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా 11 మందికి చోటు కల్పించారు. వారంతా మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. జేఎమ్ఎమ్ ఎమ్మెల్యేలు దీపక్ బిరువా, చమ్ర లిండా, రాందాస్ సోరెన్, హఫీజుల్ హసన్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాధా కృష్ణ



కిషోర్, ఇర్ఫాన్ అన్సారీ, ఆర్జేడీ ఎమ్మెల్యే సంజయ్ ప్రసాద్ యాదవ్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా జేఎమ్ఎమ్ ఎమ్మెల్యే స్టీఫెన్ మరాండీ ప్రమాణం చేశారు. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులచే గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.

## ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత

**హైదరాబాద్, డిసెంబర్ 5 (వెలుతురు):** బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదు.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కవిత పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మా పార్టీ సీనియర్ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీని కవిత డిమాండ్ చేశారు.



## సిద్దిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సిద్దిపేట,డిసెంబర్ 5 (వెలుతురు):** కొండాపూర్‌లోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించేందుకు ఆయన నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. హరీశ్ రావును అదుపులోకి తీసుకున్న పోలీసుల బలవంతంగా కారులో ఎక్కించారు. అనంతరం హరీశ్ రావును కౌశిక్ రెడ్డి నివాసం నుంచి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.





# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

# తెలంగాణ ఆర్టీసీ ఏడాది కాలంగా సాధించిన విజయాలు

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**

మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొలువు దీరిన 48 గంటల్లోనే మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను ప్రవేశపెట్టడం జరిగింది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా గత ఏడాది డిసెంబర్ 9వ తేదిన అసెంబ్లీ ప్రాంగణంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ పథకాన్ని ప్రారంభించారు.

మహిళల సాధికారికతే లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పెద్ద ఎత్తున మహిళలు వినియోగించుకుంటున్నారు. ఈ నెల 4 వ తేది(బుధవారం) వరకు 116.13 కోట్ల మంది మహిళామణులు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. రూ.3913.81 కోట్ల రవాణా ఖర్చులను ఆదా చేసుకున్నారు. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను విజయవంతంగా అమలు చేయడంలో ఆర్టీసీ ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తున్నారు. నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ.. ప్రశాంత వాతావరణంలో ఈ స్కీంను ఆర్టీసీ సిబ్బంది అమలు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం ప్రతి రోజు సగటున 58 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. మహాలక్ష్మి స్కీం ప్రారంభించకముందు 45 లక్షల మంది రాకపోకలు సాగించేవారు.

మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను అమలు చేయడం వల్ల ప్రతి రోజు సగటున దాదాపు 12 లక్షల మంది ప్రయాణికులు పెరిగారు. గతంతో పోల్చితే 27 శాతం మంది అదనంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు.

మహాలక్ష్మి అమలుకు ముందు 40 శాతం మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తే.. ఇప్పుడా సంఖ్య 65 శాతానికి పెరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళలతో పాటు ఆర్టీసీకి ఆర్థికంగా మేలు చేస్తోంది. రవాణా చార్జీలను మహిళలు ఆదా చేసుకుంటున్నారు. జీరో టికెట్ల నగదును ఆర్టీసీకి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రీయంబర్స్ చేస్తుండటంతో ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల బాటల్లోకి వెళ్లింది.

### కొత్త బస్సుల కొనుగోలు

మహాలక్ష్మి పథకం అమలు వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది. ఆ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొత్త బస్సులను కొనుగోలు చేస్తోంది. ఏడాది కాలంగా 1389 కొత్త బస్సులను అందుబాటులోకి తెచ్చింది.

మొదటిసారిగా హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో 10 రాజధాని ఏసీ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. హైదరాబాద్



నుంచి పలు జిల్లా కేంద్రాలకు 75 డీలక్స్ బస్సులను వాడకంలోకి తెచ్చింది. అలాగే, రాజధాని హైదరాబాద్ లో 125 మెట్రో డీలక్స్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి.

పర్యావరణహితమైన ప్రయాణ అనుభూతిని కలిగించడంతో పాటు కాలుష్య నివారణకు హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ లలో 251 ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ప్రారంభించింది.

హైదరాబాద్ లో353, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, నల్లగొండ, సూర్యాపేటలో 446 ఎలక్ట్రిక్ బస్సులను 2025 మార్చి నాటికి అందుబాటులోకి రానున్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ లో కాలుష్య నివారణ కోసం సిటీలో మొత్తం ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా ప్లాన్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ప్లాన్ చేస్తోంది. దశల వారీగా 2400



ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయి.

### ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత

నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 2017 పీఆర్సీని ప్రకటించడం జరిగింది. 21 శాతం ఫిట్ మెంట్ తో కూడిన వేతనాన్ని ఈ ఏడాది మే నెల నుంచి ఉద్యోగులకు సంస్థ అందజేస్తోంది. ఈ పీఆర్సీ వల్ల 42057 ఉద్యోగులకు, 11014 రిటైర్డ్ ఉద్యోగులకు లబ్దిచేకూరింది.

ఆర్పీఎస్-2013 బాండ్ల పెండింగ్ బకాయిలు రూ.280 కోట్లను విడుదల చేసి.. ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లోఆ నగదును సంస్థ జమచేసింది.

ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ.కోటి ప్రమాద బీమాను సంస్థ అందజేస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా విధుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన అధికారులు, ఉద్యోగులను గుర్తించి.. 440 మందిని అవార్డులతో



సత్కరించడం జరిగింది.

### సూపర్ స్పెషాలిటీగా తార్నక ఆర్టీసీ ఆస్పత్రి

ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తూ హైదరాబాద్ తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడం జరిగింది.

ఈ ఆస్పత్రిలో పూర్తిస్థాయి ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సౌకర్యంతో పాటు ఎమర్జెన్సీ వార్డు, 24 గంటల ఫార్మసీ, ఫిజియోథెరఫి యూనిట్ కొత్తగా ఏర్పాటు.

ఆర్టీసీలోని ప్రతి ఒక్క ఉద్యోగికి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ పేరుతో వైద్య పరీక్షలను నిర్వహించి.. వారి హెల్త్ ప్రొఫైల్స్ ను ఆర్టీసీ రూపొందించింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొత్తగా డిస్పెన్సరీని ఏర్పాటు చేయడంతో పాటు 15 డిస్పెన్సరీలను అప్ గ్రేడ్ చేయడం జరిగింది.

### 3038 పోస్టుల భర్తీ వేగవంతం

ఆర్టీసీలో దాదాపు 12 ఏళ్ల తర్వాత 3038 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చింది. ఈ పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఆయా పోస్టులను వీలైనంత త్వరగా ప్రభుత్వం భర్తీ చేస్తుంది.

ఏడాదిలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన, మెడికల్ అన్ ఫిట్ అయిన 557 వేల మంది ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద సంస్థ ఉపాధి కల్పించింది.

### రెండు కొత్త డిపోల ఏర్పాటు

పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు ములుగు జిల్లా ఏటూరునాగారంలో డిపోల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్రంలోని బస్ స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగింది. బస్ స్టేషన్లలో ప్రయాణికులు కూర్చోవడానికి వీలుగా 1075 సీట్ల ఏర్పాటుతో పాటు 552 ఫ్యాన్లు, 25 వాటర్ కూలర్లు, 46 మహిళా టాయిలెట్స్ బ్లాక్స్ ని నిర్మించడం జరిగింది. హుస్నాబాద్ బస్ స్టేషన్‌ని సుందరీకరించడంతో పాటు జనగామ బస్ స్టేషన్ ని విస్తరించడం జరిగింది.

### ప్రయాణికులకు రాయితీలు

హైదరాబాద్ లో మెట్రో ఎక్స్ ప్రెస్ జనరల్ పాస్ దారులకు ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని ఇవ్వడం జరిగింది.

ఎయిర్ పోర్ట్ మార్గంలో తిరిగే పుష్పక్ బస్సుల్లో ముగ్గురు




అంత కన్నా ఎక్కువ మంది ఒకే సారి కలిసి ప్రయాణిస్తే టికెట్ లో 10 శాతం రాయితీని అందిస్తోంది.

మెట్రో డీలక్స్ పాస్‌ను పునరుద్ధరించడం జరిగింది.

పెళ్లిళ్లు, ముహూర్తాలు, విహారయాత్రల కోసం బస్సులను బుక్ చేసుకునే బస్ ఆన్ కాంట్రాక్ట్(అద్దెకు బస్సులు) చార్జీలను సంస్థ తగ్గించింది.

### ఇతర అంశాలు

ఏడాదిలో బస్ ఆన్ కాంట్రాక్ట్ కింద 15171 బస్సులను పెళ్లిళ్లు, ముహూర్తాలు, విహారయాత్రల కోసం అద్దెకు ప్రజలు బుకింగ్ చేసుకున్నారు.కార్గో సేవలను మరింతగా విస్తరించడంలో భాగంగా రాజధాని హైదరాబాద్‌లో పార్శిళ్ల హోం డెలివరీ సదుపాయాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను సంస్థ అందిస్తోంది. అందులో భాగంగా బస్సుల కదలికలను పసిగట్టేందుకు 9320 బస్సులకు ట్రాకింగ్ సదుపాయాన్ని సంస్థ ఏర్పాటు చేసింది. ఆ బస్సులను గమ్యం యాప్ నకు అనుసంధానం చేయడం జరిగింది.

ప్రసిద్ధమైన మేడారం జాతరకు భక్తుల సౌకర్యార్థం 3515 ప్రత్యేక బస్సులను సంస్థ నడిపింది. 19 లక్షల మంది భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసింది. శ్రీ రామనవమి సందర్భంగా 47,092 మంది భక్తులకు భద్రాద్రి రాములోరి తలంబ్రాలను లాజిస్టిక్స్ విభాగం అందజేసింది.

# ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు

# రవాణా శాఖ సాధించిన విజయాలు

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**

రవాణా శాఖ నోటిపై చేసిన ఉద్యోగాలు TGPSC 31/2022 నోటిఫికేషన్ ద్వారా 113 AMVI పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వబడింది, అందులో 112 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు మరియు 97 మంది అభ్యర్థులకు నియామకాలు జారీ చేయబడ్డాయి మరియు మిగిలిన 15 పోస్టులు ధృవీకరణలో ఉన్నాయి. TSLPRB ద్వారా 63 ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వబడింది. అందులో 54 మంది అభ్యర్థులు ఇప్పటికే ఫిబ్రవరి, 2024లో డిపార్ట్‌మెంట్‌లో చేరారు. TGPSC గ్రూప్-IV కేడర్ ద్వారా నవంబర్, 2024లో 10 మంది జూనియర్ అసిస్టెంట్లు ఎంపికయ్యారు.

నామకరణంలో మార్పు: TS నుండి TG మార్చి 15, 2024న, తెలంగాణ వాహనాల కోసం వాహన రిజి స్ట్రేషన్ కోడ్‌లో TS నుండి TGకి మార్పును రవాణా శాఖ ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో నమోదైన వాహనాలకు ప్రత్యేక గుర్తింపును కల్పించేందుకు ఈ మార్పును అమలు చేశారు. అమలు చేసినప్పటి నుండి, అక్టోబర్ 2024 నాటికి 6.43 లక్షల కొత్త వాహనాలు TG కోడ్ క్రింద నమోదు చేయబడ్డాయి.

### కొత్త ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ

జీహెచ్‌ఎంసీ పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరుతున్నాయి. ఒక రోజులో వాహనాలు ప్రయాణించే కిలోమీటర్ల సంఖ్య కూడా పెరుగుతూ ఏటా 6-8 అదనపు కార్బన్ ఫుట్ ప్రింట్‌కు దారి తీస్తోంది. ఇంధన వినియోగం కూడా సంవత్సరానికి 8-10% పెరుగుతూ అధిక నలుసు పదార్థం మరియు కార్బన్ డయాక్సైడ్‌కు దారి తీస్తుంది. వాహనాల నుంచి వెలువడే పర్టిక్యులేట్ మ్యాటర్ మరియు శబ్ద కాలుష్యం వల్ల వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి, తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన మరియు రిజిస్టర్ చేయబడిన వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను మరియు రిజిస్ట్రేషన్ ఫీజులను మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. (02) సంవత్సరాల ప్రారంభ కాలానికి తెలంగాణ రాష్ట్రం. అంటే, 31.12.2026 వరకు. 09.12.2023 నుండి 03.12.2024 వరకు, తెలంగాణలో 78,262 ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి, గత సంవత్సరం ఇదే కాలానికి విక్రయించబడిన 51,394 వాహనాలతో పోలిస్తే, 52% వృద్ధిని గమనించవచ్చు.

సాధారణ పెట్రోల్/డీజిల్ కారుతో పోల్చితే ఎలక్ట్రిక్ కారు విని యోగంపై సంవత్సరానికి నిర్వహణ మరియు ఇంధన వ్యయంలో మొత్తం అంచనా పొదుపు సంవత్సరానికి రూ.1,00,000.



తెలంగాణ రవాణా శాఖ నూతన లోగో

### రవాణా శాఖ లోగో ఆవిష్కరణ

రవాణా శాఖకు ఇప్పటి వరకు ప్రత్యేక లోగో లేదు. రవాణా శాఖకు ప్రత్యేకంగా కొత్త లోగోను ప్రభుత్వం ఆమోదించింది.

### వాహన స్క్రాపింగ్ విధానం

తెలంగాణ ప్రభుత్వం వెహికల్ ఫ్లీట్ ఆధునీకరణ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో రిజిస్టర్డ్ వెహికల్స్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ (RVSF) మరియు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ (ATS) అమలు ఉంటుంది. ఈ చొరవ జీవితాంతం-జీవిత వాహనాలను దశలవారీగా తొలగించడం, రహదారి భద్రతను మెరుగుపరచడం మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 296 కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా ముప్పై-ఏడు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లు (ATS) సౌకర్యాలు ఆమోదించబడ్డాయి, ఇది మన రహదారులపై పర్యావరణ సుస్థిరత మరియు భద్రత దిశగా ఒక ప్రధాన అడుగు.

పాఠశాలల్లో పిల్లల ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులు చిన్నవయసులోనే పిల్లలకు ట్రాఫిక్, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని డిపార్ట్‌మెంట్ నిర్ణయించింది. చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుల ఏర్పాటుకు 52 పాఠశాలలు ముందుకు వచ్చాయి.

### పన్ను మినహాయింపులు

డిసెంబరు 2023 నుండి అక్టోబర్ 2024 వరకు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు రవాణా శాఖ వివిధ రంగాలకు గణనీయమైన పన్ను మినహాయింపులను అందించింది: వ్యవసాయ ట్రాక్టర్ %ఁ% ట్రైలర్‌లు: 4,45,589 మంది లబ్ధిదారులకు 60.84కోట్లు మినహాయించబడ్డాయి. **ఆటో రిక్షాలు:** 5,02,597 మంది లబ్ధిదారులకు 20.44 కోట్లు మినహాయించబడ్డాయి. ఎలక్ట్రిక్ వాహనాలు: స్థిరమైన రవాణాను ప్రోత్సహించడానికి 89.72 కోట్లు మినహాయించబడ్డాయి.

### ఆదాయ వసూళ్లు - రవాణా శాఖ

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే 2024-25లో 03.12.2024 వరకు రూ.4,627 కోట్ల ఆదాయ సేకరణలను సాధించింది.

పొల్యూషన్ టెస్టింగ్ స్టేషన్ల నెట్‌వర్కింగ్ - కాలుష్య పరీక్షా స్టేషన్ల ఆన్‌లైన్ నెట్‌వర్కింగ్ కొనసాగుతుంది మరియు స్టేషన్ల ద్వారా జారీ చేయబడిన PUC సర్టిఫికేట్లు RTA m-వాలెట్ అప్లికేషన్‌లో అందుబాటులో ఉన్నాయి మరియు డిసెంబర్-2023 నుండి 5,40,756 ఆన్‌లైన్ PUC సర్టిఫికెట్లు జారీ చేయబడ్డాయి. వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ - మహిళా ప్రయాణీకుల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి తెలంగాణలో వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ అమలు చేయబడుతుంది.

### ప్రమాద మరణ బీమా పథకం:

"తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌పోర్ట్ %ఁ% నాన్ ట్రాన్స్‌పోర్ట్ ఆటో డ్రైవర్లు/ హోంగార్డులు/ వర్కింగ్ జర్నలిస్టులు" కోసం సామాజిక భద్రతా పథకం రూ. 5,00,000/- మాత్రమే (రూ. ఐదు లక్షలు మాత్రమే)

ప్రమాద మరణ బీమా పథకం రూ. 5,00,000/- 13,11,072 ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు/ఆటో డ్రైవర్లను కవర్ చేస్తుంది.

### డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్

15,209 డ్రంకెన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ మొదలైన వాటికి డిసెంబర్-2023 నుండి 15,209 డ్రైవింగ్ లైసెన్స్‌లు సస్పెండ్ చేయబడ్డాయి.

### కొత్త కార్యాలయ భవనాలు

వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు సులభంగా చేరుకోవడానికి ఇబ్రహీంపట్నం మరియు మణికొండలో రెండు కొత్త కార్యాలయాలు నిర్మించబడ్డాయి.






# లగ్జరీ వాచ్ కొంటున్నారా..?




మొబైల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు వచ్చిన తర్వాత వాచ్‌ల కొనుగోళ్లు పెద్దగా లేవనుకుంటే పొరపాటే. ముఖ్యంగా లగ్జరీ వాచ్‌లకు ఇటీవల క్రేజ్ బాగా పెరిగింది. అలాంటి వాచ్‌ల కొనుగోలు అంత సులువేమీ కాదు. ఒక బడ్జెట్ అనుకుని షాప్‌కు వెళ్లి మరేదో వాచ్‌ను అనుకున్న బడ్జెట్ కన్నా ఎక్కువకు కొనుగోలు చేసే వారెందరో! కొంచెం ముందస్తు అవగాహన పెంచుకుంటే ఈ సమస్యకు చెక్ పెట్టడంతోపాటు కొనుగోలులో లాభం పొందొచ్చంటున్నారు లగ్జరీ వాచ్‌స్టోర్ మేనేజర్లు. ఎన్నో అంశాలను పరిగణలోకి తీసుకుని కానీ ఓ నిర్ణయానికి రాకూడదంటూ పలు సూచనలను అందిస్తున్నారు.

లగ్జరీ వాచ్‌ల్లో భిన్నమైన టెక్నాలజీ ఉంటుంది. టెక్నాలజీ, మెటీరియల్, తయారీ నైపుణ్యం తదితర అంశాల ఆధారంగా ధరను నిర్ణయిస్తారు. బ్రాండ్ పేరుది కూడా కీలక పాత్ర.

లగ్జరీ వాచ్ కొనేప్పుడు టర్మినాలజీ కొంత ఇబ్బంది కలిగిస్తుంది. టౌర్బేల్లన్, క్రోనోమీటర్ వంటి సాంకేతిక పదాలను వినియోగిస్తుంటారు. అది ఎలాంటిటెక్నాలజీ అయినా చాలా వరకు లగ్జరీవాచ్‌లు మెకానికల్‌గానే పని చేస్తాయి. ఆయా బ్రాండ్ల ఇంజినీరింగ్ నైపుణ్యం, డిజైన్ నాణ్యతను తెలపడానికి వాటిని మించిన మార్గం లేదు.

లగ్జరీ కార్లకు మాదిరిగానే వీటికి కూడా డిప్రిషియేషన్ ఉంటుంది. కొన్నాళ్లు వాడి అమ్మేద్దామనుకుంటే నష్టపోయే అవకాశాలు ఎక్కువ. అలాగని అన్నీ అలాగే ఉంటాయని కాదు. కొన్ని రకాల వాచ్‌లకు కాలం గడిచేకొద్దీ విలువ పెరుగుతుంది. రొలెక్స్‌డేటోనా వంటి వాచ్‌లకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది.

లిమిటెడ్ ఎడిషన్ వాచ్‌లన్నీ లిమిటెడ్ కాదు, పేరుకు లిమిటెడ్ ఎడిషన్ అన్నా కొన్ని కంపెనీలు వేల సంఖ్యలో ఈ తరహా వాచ్‌లను విడుదల చేస్తాయి. వరల్డ్ వైడ్ వందల సంఖ్యలో ఇవి ఉంటే మెయింటెనెన్స్ తక్కువగా ఉండి, వాటికి ఉన్న విలువ ఎప్పుడూ పెరుగుతూ ఉంటుంది.

కొన్ని సంవత్సరాలుగా వింటేజ్ కలెక్షన్ వాచ్‌లకు డిమాండ్ పెరుగుతోంది. సాధారణంగా మన నగరంలో ఈ తరహా లగ్జరీ వాచ్‌ల కలెక్షన్ లభించడం కష్టమే. అప్పుడప్పుడు వేలంలో దొరికే అవకాశం మాత్రం ఉంది. కాకపోతే ఈ తరహాకలెక్షన్ దాచుకోవడానికే తప్ప వాడుకోవడానికి ఉపయోగపడేవి తక్కువగానే ఉంటాయి.

లగ్జరీ వాచ్ అయినా, బేరం ఆడకుండా కొనడం వల్ల నష్టపోయే అవకాశాలు అధికంగా ఉం టాయి. సాధారణంగా ఈ తరహా వాచ్‌ల్లో డీలర్ మార్జిన్ కాస్త ఎక్కువగానే ఉంటుంది. పట్టుపడితే బెటర్ ఆఫర్ లభించవచ్చు.

## నెయిల్ ఫాయిల్

# రెట్రో ఫ్యాషన్

రెట్రో ఫ్యాషన్ ఇప్పుడు గోళ్లకూ పాకింది. 80లనాటి ఫాయిల్ ట్రెండ్ మళ్లీ లేటెస్ట్ ఫ్యాషనైపోయింది. మెరిసే మెటాలిక్ రంగులతో గోళ్లను పెయింట్ చేయటం తాజా ఫ్యాషన్ ట్రెండ్. మరి ఈ ట్రెండ్‌ను మీరూ ఫాలో కావాలంటే ఈ టిప్స్ ఫాలో అయిపోండి.

### సింపుల్ స్టెప్స్

ట్రాన్స్‌పరెంట్ ఎనామిల్ లేదా నెయిల్ గ్లూను గోళ్లకు వేయాలి.

ఇప్పుడు గోల్డ్ లేదా సిల్వర్ ఫాయిల్ తీసుకుని గోళ్లకు అంటించి కొద్ది సెకండ్లపాటు అలాగే వదిలేయండి.

ఫాయిల్ రంగు గోళ్లకు అంటుకున్న తర్వాత నెమ్మదిగా ఫాయిల్‌ను పీకేయండి.

చివర్లో గోళ్లకు ట్రాన్స్‌పరెంట్ ఎనామిల్‌తో కోటింగ్ వేస్తే గోళ్లకు అంటుకున్న రెట్రో కలర్ నిలిచి ఉంటుంది.



ఆఫ్ షోల్డర్... టీనేజర్లు ఎక్కువగా ఇష్టపడే డిజైను.అందుకే ఇప్పుడిది... టీషర్టులు మొదలు... శారీ బ్లవుజుల వరకూ విస్తరించింది. పెళ్లిళ్లలోనూ కనిపిస్తోంది. వేసుకోవాలనుకునేవారు చిన్నచిన్న కిటుకులు పాటిస్తే... ఈ ఆఫ్‌షోల్డర్‌తో సందర్భోచితంగా మెరిసిపోవచ్చు. అవేంటో మీకోసం...


# ఆఫ్ షోల్డర్... అదుర్స్

రోజూ, ప్రత్యేక సందర్భం అని లేకుండా ఎప్పుడయినా ఈ ఆఫ్ షోల్డర్ వేసుకోవచ్చు. ఈ వేసవికి అయితే ఇది అనుకూలం కూడా. ఎన్నో డిజైన్లు ఉన్నా అమ్మాయిలు మాత్రం ఆఫ్ షోల్డర్ టీషర్టులకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందులోనూ పొట్టి లేదా పొడవు చేతుల్ని ఎంచుకోవచ్చు. ఆసక్తి ఉంటే క్రాప్‌టాప్‌ని లాంగ్‌స్కర్టుకు జతగా వేసుకోవచ్చు. అది ఎంబ్రాయిడరీ లేదా ఫ్రిల్స్, రఫుల్స్ డిజైనులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు డెస్టినేషన్ వెడ్డింగ్స్ ట్రెండ్ నడుస్తోంది. ఇలాంటివాటికి ఆఫ్ షోల్డర్ ఉన్న లాంగ్ గౌన్లదే హవా.

* నప్పేస్తాయి...
* భుజాలు తీర్చిదిద్దినట్లు సన్నగా, నాజుకుగా ఉన్న అమ్మాయిలకు ఆఫ్ షోల్డర్ దుస్తులు అద్దినట్లు సరిపోతాయి. ఆసక్తి ఉంటే ముప్పై అయిదేళ్ల వయసు లోపు మహిళలూ వీటిని ప్రయత్నించొచ్చు. సందర్భాన్ని బట్టి వస్త్రం, డిజైను ఉండేలా చూసుకోవాలి.
* చేతులు లావుగా ఉన్నవారు కూడా వీటిని నిరభ్యంతరంగా వేసుకోవచ్చు. ఎందుకంటే ఆఫ్ షోల్డర్‌లో స్లీవ్స్ అటాచ్‌మెంట్, ఫ్లాప్స్ ఉంటాయి. దాంతో లావు కనిపించదు. ఇక, సన్నగా ఉన్నవారికి తక్కువ స్లీవ్స్ ఉన్నవి, చేతులు కాస్త లావుగా ఉన్నవారు వెడల్పాటి ఫ్లాప్స్ రకాన్ని ఎంచుకుంటే చాలు. అయితే భుజాలు వెడల్పుగా, పెద్దగా ఉన్నవారికి ఇది నప్పదు.
* పొడవైన మెడ ఉన్నవారికి ఈ డిజైను అదిరిపోతుంది. ముఖ్యంగా ఉద్యోగినులు హై ఆఫ్ షోల్డర్ లేదా వన్‌సైడ్ ఆఫ్ షోల్డర్ వేసుకోవచ్చు. పొడవు చేతులతో ఉన్న రకాన్ని ఎంచుకోవచ్చు. ఆఫీసులో జరిగే చిన్నపాటి సమావేశాలకు బాగుంటాయివి. అయితే ఉద్యోగినులకు, పెళ్లి వంటి వేడుకలకు వెడల్పాటి భుజాలు బాగోవు. కాస్త సన్నగానే ఉండేలా చూసుకోవాలి.
* చిన్న చిన్న వేడుకలకు కాటన్‌తో చేసిన ఆఫ్ షోల్డర్ ఫ్రాక్‌ను వేసుకుంటే ఆ అందమే వేరు. అదీ కొంచెం సన్నగానే ఉండాలి. ఎంబ్రాయిడరీ పనితనం లాంటి అదనపు హంగులను జోడించాలి. ముప్పై ఆపై వయసు మహిళలకు ఆఫ్ షోల్డర్ లాంగ్ గౌన్లు బాగుంటాయి. సందర్భాన్ని బట్టి ప్రయత్నించొచ్చు.







## ఫ్యాషన్ ప్రపంచం

# ఆహ్వానిస్తోంది..

లోకం పోకడ మారుతోంది... యువతే కాదు పిల్లలు, పెద్దలూ స్టైలిష్‌గా కన్పించాలని కోరుకుంటున్నారు.. వస్త్రధారణలో వైవిధ్యం కావాలనుకుంటున్నారు...ట్రెండ్‌కు తగ్గట్టు దుస్తుల తయారీ సంస్థలు నయా డిజైన్లను ఆవిష్కరిస్తున్నాయి. ఇది ఫ్యాషన్ రంగానికి లాభాల పంట పండిస్తుంటే.. యువ డిజైనర్లకు చేతినిండా పని దొరుకుతోంది.. ఫ్యాషన్ వేర్ కంపెనీల్లో నిరుద్యోగులకు కొలువులు లభిస్తున్నాయి. కొందరు సొంతంగా బొటిక్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు.

రెడీమేడ్ దుస్తుల్లో ఉండే అసౌకర్యం, చిన్న చిన్న లోపాలు భరించలేని వాళ్లు ఇప్పుడు నేరుగా డిజైనర్లతోనే కావాల్సిన దుస్తులు రూపొందించుకుంటున్నారు. రెడీమేడ్ షాపుల్లో ఉండే కామన్ ఫీచర్సే కాకుండా కష్టమైజ్డ్ ఫీచర్స్‌తో ఇష్టాలకు తగ్గట్లుగా దుస్తులు కుట్టించుకుంటున్నారు. మారుతున్న ట్రెండ్‌కు తగ్గట్లుగా రెడీమేడ్ దుస్తుల వ్యాపార సంస్థలూ కామన్ ఫీచర్స్‌తో కాకుండా విన్నూత తరహాలో దుస్తుల్ని డిజైన్ చేయిస్తున్నాయి. డిజైనర్ వేర్, ఎథినిక్ వేర్, వెడ్డింగ్ కలెక్షన్స్‌తో విశాలమైన షోరూంల్లో అందమైన డిజైనర్ వేర్‌ని ప్రదర్శిస్తున్న ఈ కంపెనీలు స్థానికుల అభిరుచులు తెలుసుకుని ఉత్పత్తుల్ని రూపొందించట్లేదు. స్థానికులకే ఫ్యాషన్ డిజైనర్ ఉద్యోగాలిచ్చి ఈ దుస్తులు రూపొందిస్తున్నాయి. మనవాళ్లు పండుగలు, వివాహ సందర్భాల్లో ఎక్కువగా సంప్రదాయం ఉట్టిపడే దుస్తులనే ఇష్టపడతారు. వీటిని కార్పొరేట్ సంస్థలు రెడీమేడ్‌గా తయారు చేసినా, ఇవి మనకోసమే రూపొందించారా? అన్నట్లుగా ఉంటా యి. మాన్యవార్, ఫ్యాబ్ ఇండియా, పాంటలూన్స్, బిబా, వియ్ ఫర్ విమెన్, గ్లోబల్ దేశీ, సోచ్ మొదలైన ఫ్యాషన్‌బ్రాండ్స్ ఎథినిక్ వేర్‌ని అందంగా రూపొందించే డిజైనర్లకు అవకాశాలు కల్పిస్తున్నాయి. తమ ప్రతిభతో ఇంటి వద్దనే పని చేసుకోవాలనుకునే డిజైనర్లు సొంతంగా బొటిక్‌లను ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం రెండు వేలమందికి పైగా డిజైనర్లు బొటిక్‌లను నిర్వహిస్తున్నారు. కొందరు ఫ్రీలాన్స్ ఫ్యాషన్ డిజైనర్లుగానూ రాణిస్తున్నారు.

### స్టడీ ఫర్ జాబ్

ఎక్కడ అవకాశాలుంటే అక్కడ వాలే నిరుద్యోగులు ఫ్యాషన్ రంగంలో ఉన్న విస్త్రత ఉపాధి అవకాశాల కోసం ఫ్యాషన్ డిజైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో చదువుకునేందుకు రీ ఎంట్రీ ఇస్తున్నారు. నగరంలో ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చే విద్యా సంస్థలు ఉన్నాయి. ఏడాది నుంచి నాలుగేళ్ల వ్యవధి గల ఈ కోర్సులు ఇప్పుడు ఉపాధికి రాచబాటగా మారాయి. వీరిలో అమ్మాయిలే అధికంగా ఉండడం విశేషం. ఇప్పటికే టైలరింగ్‌లో ప్రవేశం, ఆసక్తి ఉన్న గృహిణులు ఫ్యాషన్, ఇంటీరియర్ డిజైనింగ్ ఇనిస్టిట్యూట్స్‌లో చేరి ఏడాది తర్వాత ఇంట్లోనే చిన్న బొటిక్‌లను ప్రారంభిస్తున్నారు. అలాగే డిజైనింగ్ వేర్‌ని ఉత్పత్తి చేసే సంస్థలే కాకుండా మాల్స్‌లో స్టోర్స్, ఔట్‌లెట్స్ నిర్వహించే సంస్థలు కష్టమర్లకు ఫ్యాషన్ అవేర్‌నెస్ కల్పించేందుకు యువ డిజైనర్లను కన్సల్టెంట్లుగా నియమించుకుంటున్నాయి. అలెన్ సోలీ, పీటర్ ఇంగ్లండ్, అమెరికన్ స్వాన్, హై డిజైన్, లూయిస్ ఫిలిప్పీ, వెస్ట్ సైడ్, స్పైకర్, ఫ్లయింగ్ మెషిన్, ది మిలానో, పార్క్ అవెన్యూ మొదలైన సంస్థలెన్నో మాల్స్‌లో స్టోర్స్‌ని ప్రారంభిస్తూనే, ప్రధాన వీధుల్లో ఔట్‌లెట్స్‌ను ప్రారంభిస్తున్నాయి. వీటిని నిర్వహించేందుకు ఫ్యాషన్ నాలెడ్జ్, అవేర్‌నెస్ ఉన్న వారిని ఫ్యాషన్ కన్సల్టెంట్లుగా ఆ కంపెనీలు నియమించుకుంటున్నాయి. ప్రస్తుతం డిజైనర్లకు, కన్సల్టెంట్లకు డిమాండ్ బాగా పెరిగింది.

## * ఆభరణాలు...

టీనేజీ అమ్మాయిలకు ఆఫ్ షోల్డర్‌కు జతగా పొడవాటి ఇయర్ రింగ్స్ అందాన్నిస్తాయి. అదే పండగ, పార్టీల్లో అయితే కలంకారీ, ఇకత్ ఆఫ్‌షోల్డర్‌లకు జతగా సిల్వర్ జ్యుయలరీ అదిరిపోతుంది. పెళ్లికూతురు వేసుకునే ఆఫ్ షోల్డర్ గౌనుపై ఎక్కువగా ఎంబ్రాయిడరీ పనితనం ఉంటుంది. దీనికి రాళ్లు పొదిగిన చోకర్ బాగా నప్పుతుంది. వేసవి కాలంలో కాటన్, ఇకత్ లాంటి వస్త్రాలతో చేసిన వాటిని ఎంచుకోవచ్చు.

ఈ డిజైనులో ఆఫ్ షోల్డర్స్ విత్ స్లీవ్స్ (లాంగ్, షార్ట్), ఆఫ్ షోల్డర్స్ ఫ్లాప్స్, ఎసెమెట్రికల్ ఆఫ్ షోల్డర్స్... ఇలా ఎన్నో రకాలున్నాయి. వీటిలో నచ్చినట్లుగా చీరకు బ్లవుజు మొదలు, లాంగ్ గౌన్‌గా, అనార్కలీగా.... వేసుకోవచ్చు. ఫ్యాన్సీగా, హ్యాండ్లూమ్‌గా,కాటన్‌లో ఇలా రకరకాలుగా వీటిని ఎంచుకోవచ్చు. ఇది పాశ్చాత్య వస్త్రశైలి కాబట్టి... దీనిమీదకు వీలైనంతవరకూ కాస్త ఎత్తు ఉన్న చెప్పులు వేసుకుంటేనే అందం.






## పుష్ప-2 స్క్రీనింగ్ లేనట్లే..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన తాజా చిత్రం పుష్ప 2 ది రూల్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే బుధవారం రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడుతుండగా.. బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుని రన్ అవుతుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ఓపెన్ అవ్వలేదన్న విషయం తెలిసిందే. గత నాలుగు రోజులు నుంచి అభిమానులు కూడా ప్రసాద్స్‌లో ఎప్పుడు స్టార్ట్ అవుతాయా ఎప్పుడూ బుకింగ్ చేద్దామా అని ఆతృతతో ఎదురుచూస్తున్నారు. దీనికి కారణం ఏంటి అని చూస్తే.. ప్రసాద్ మల్టీప్లెక్స్ యాజమాన్యంకు.. 'పుష్ప 2' నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్‌కి ఇంకా డీల్ కుదరట్లేదు అని తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించి ప్రసాద్ నుంచి ఎక్కువ షేర్ మైత్రి అడిగినట్లు సమాచారం. అయితే ఈ వార్తలపై ప్రసాద్స్ మల్టీప్లెక్స్ తాజాగా స్పందించింది. పుష్ప 2 సినిమాను ప్రసాద్స్‌లో ప్రదర్శించట్లేమని వెల్లడించింది. మా విలువైన స్పాన్సర్స్ కి, పార్టనర్స్‌కి.. 2 దశాబ్దాలకు పైగా.. మేము సినీ ప్రేక్షకులకి గొప్ప సినిమా అనుభూతిని అందించడానికి కట్టుబడి ఉన్నాము. అనుకోని కారణాల వల్ల, మేము పుష్ప 2 సినిమాను ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ప్రదర్శించలేక పోతున్నాము. ఈ విషయం మీకు ఇబ్బంది కలిగించి ఉంటే మేము దానికి చాలా చింతిస్తున్నాము. ఈ విషయంలో మా హృదయపూర్వక క్షమాపణలు తెలుపుకుంటున్నాము. ఈ వివాదాన్ని అర్థం చేసుకొని మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. మీ మద్దతు.. విధేయత మాతో ఎల్లప్పుడు ఉంటాయని కోరుకుంటున్నాము అంటూ ప్రసాద్స్ అధికారికంగా వెల్లడించింది.

## ఓటీటీలోకి అలియాభట్ జిగ్రా

బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం 'జిగ్రా'. ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం డిసెంబర్ 06 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తమ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన సత్యభామ ఆనంద్ (అలియా భట్) తమ్ముడికి (వేదాంగ్ రైనా) అన్ని తానై పెంచుతుంది. అయితే ఒక బిజినెస్ పని మీద హన్షదావో అనే దీవికి వెళతాడు అంకుర్. ఈ క్రమంలోనే అతడి చేయని తప్పుకు డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటాడు. అయితే డ్రగ్స్ వాడినందుకు కోర్టు అంకుర్‌కు మరణశిక్ష విధిస్తుంది. ఈ విషయం సత్యభామకి తెలియడంతో తన తమ్ముడిని కాపాడుకునేందుకు హాన్షదావోకి వెళుతుంది. అయితే సత్య అక్కిడికి వెళ్లాక ఆమెకు ఎదురైన పరిస్థితులేంటి తన తమ్ముడిని మరణశిక్ష నుంచి తప్పింది బయటకు తీసుకువచ్చిందా.. అసలు అంకుర్ డ్రగ్స్ కేసులో ఎలా ఇరుక్కున్నాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



## రష్మీక సినిమాకు స్టార్ హీరో వాయిస్

పుష్ప సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా . చేతినిండా ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ది గర్ల్‌ఫ్రెండ్. రష్మిక లీడ్ రోల్‌లో వస్తోన్న ఈ చిత్రానికి టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా కాలానికి ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. ఈ మూవీ టీజర్‌కు స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ ఇచ్చినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. సిల్వర్ స్క్రీన్‌పై సూపర్ కాంబోగా నిలిచిన రష్మికమందన్నా-విజయ్ దేవరకొండ ప్రేమలో మునిగి తేలుతున్నట్టు ఇప్పటికే ఇండస్ట్రీ సర్కిల్‌లో న్యూ హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. గర్ల్‌ఫ్రెండ్‌కు సపోర్ట్ ఇస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీలో చికాగో బ్యూటీ అనూ ఇమ్మాన్యుయేల్ కీ రోల్‌లో కనిపించనుంది. ఈ మూవీని అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని తెరకెక్కిస్తున్నారు. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.

## అభిమానికి క్షమాపణలు చెప్పిన నానా పటేకర్

ఏడాది కిందట జరిగిన ఒక సంఘటనకు సంబంధించి బాలీవుడ్ విలక్షణ నటుడు నానా పటేకర్ క్షమాపణలు తెలిపాడు. నానా పటేకర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం వన్‌వాస్. ఈ సినిమా డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నానాజీ. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న ఆయన గత ఏడాది ఈ సినిమా షూటింగ్‌లో జరిగిన సంఘటనపై క్షమాపణలు తెలిపాడు. కాశీలో ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగా.. నానా పటేకర్ దగ్గరికి వచ్చి ఓ అభిమాని సెల్ఫీ దిగాలని చూస్తాడు. దీంతో అసహనానికి గురైన నానా యువకుడి తలపై గట్టిగా కొట్టారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నానాపటేకర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా ఈ విషయంపై స్పందించిన నానా జరిగిన ఘటనపై పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. యువకుడికి క్షమాపణలు చెప్పారు. ఆరోజు నేను షూటింగ్‌లో ఉన్నాను. అందరూ షూటింగ్‌లో ఉండగా.. అతడు వచ్చి ఫొటో తీసుకుంటుంటే కోపంతో కొట్టాను. అది వివాదం అయ్యింది. అతడు షూటింగ్ టైంలో కాకుండా సాధరణ టైంలో వచ్చి ఉంటే ఫొటో ఇచ్చేవాడిని అంటూ నానా చెప్పుకోచ్చాడు.



## పూరీ పవర్ ఫిలాసఫీ

టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ మరో కొత్త పాడ్ కాస్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పూరీ సినిమాలను తెరకెక్కించడమే కాకుండా అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ఫిలాసఫీ పేరిటా పాడ్ కాస్ట్‌లు చేస్తాడన్న విషయం తెలిసిందే. పూరి మ్యూజింగ్స్ అనే పేరుతో పూరీ తన భావాలను వివిధ అంశాలపై మాట్లాడుతుంటాడు. ఈ విషయాలను యూట్యూబ్ వేదికగా అప్లోడ్ చేస్తూ ఉంటాడు. దీనికి ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ ఉంది. ఈ వారం పవర్ ఫిలాసఫీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పవర్ అంటే ఏంటి.. నాకు అది కావాలి ఇది కావాలి అని కోరుకోవడం పవర్ కాదు. అవి నాకు వద్దు అనుకోవడం పవర్. జీవితంలో కొన్ని కొన్ని వదులుకునే సత్తా ఉండటం పవర్. చెయ్యి చాచటం పవర్ కాదు దానం చేయటం పవర్. అంత చలిలో నీ ఒంటి మీద ఉన్న శాలువ తీసి పక్కవాడికి కప్పడం పవర్. దాచుకోవడం పవర్ కాదు. పదిమందికి పంచడం పవర్. చాలా విషయాల్లో చాలా మందికి నో చెప్పగలగాలి. కానీ అలా చెప్పకపోవడం పవర్. జీవితంలో ఒంటరిగా ఉండగలగటం పవర్. నాకు పిల్లలు వద్దు అనుకోవడం పవర్. ఒంటరిగా నీతో నువ్వు కూర్చోగలగడం.. నీ నిర్ణయాలు నువ్వు తీసుకోగలగడం. ఎవరి మీద ఆధారపడకుండా బతకడం పవర్. సమస్యలు వస్తే వాటికి దూరంగా పోవడం పవర్ అవ్వదు. వాటిని ధైర్యంగా ఎదుర్కోవడం పవర్. సింపుల్‌గా బతకటం ఎవ్వరిని నొప్పించకుండా ఉండటం. ఇవన్ని పవర్‌ఫుల్ లక్షణాలు. ఒక రాజ్యాన్ని సృష్టించడానికి మీకు పవర్ కావాలి. అదే రాజ్యాన్ని వదులుకోవడానికి కూడా ఇంకా పవర్ కావాలి. ఈ విషయంలో మంచి ఉదాహరణ గౌతమ బుద్ధుడు. ఈ మధ్యకాలంలో బుద్ధుడి కంటే ఎక్కువ త్యాగం చేసిన వ్యక్తి ఒకడు ఉన్నాడు. అతని పేరు సిరిపాన్ని. అతను మలేషియన్ బిలియనర్. తన వద్ద ఉన్న 50 వేల కోట్ల ఆస్తిని వదులుకొని బౌద్ధ సన్యాసిగా మారాడు. అతను ఇప్పుడు థాయిలాండ్, మయన్మార్ బోర్డర్‌లో ఒక ఫారెస్ట్ లో ఉన్న బౌద్ధ మఠంలో సన్యాసి జీవితం గడుపుతున్నాడు. అంత డబ్బు మనం జీవితంలో సంపాదించలేము. చేతుల్లో ఉన్న అంత సంపదని సునాయాసంగా ధారాదత్తం చేయడం పవర్. ఇలా ఎన్నో పనులు మనం చేయలేకపోయినా కనీసం మీ పెదాల మీద ఎప్పుడూ ఒక చిరునవ్వు ఉంటే.. మీరు అందరికంటే పవర్‌ఫుల్ అంటూ పూరీ చెప్పుకోచ్చాడు.





## నాకు అదే పెద్ద విజయం : అల్లు అర్జున్

'పుష్ప', 'పుష్ప 2' సినిమాలతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరు ప్రపంచవ్యాప్తంగా మోత మోగిపోతుంది. ఆ సినిమాలు ఇచ్చిన సక్సెస్‌లు అలాంటివి మరి. కానీ ఈ సినిమాల కంటే కూడా తనకు అసలైన విజయం వేరే ఉందని తెలుపుతూ.. అల్లు అర్జున్ ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ మ్యాటర్‌లోకి వెళితే.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2 ది రూల్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలై రూల్ చేస్తోంది. 'పుష్ప' చిత్రంతో తన సత్తా చాటిన అల్లు అర్జున్, ఇప్పుడు 'పుష్ప 2'తో మరోసారి తన పవర్‌ని బాక్సాఫీస్‌కి పరిచయం చేస్తున్నారు. అయితే 'పుష్ప', 'పుష్ప2'లు ఎంతగొప్పగా విజయాలు సాధించినా కూడా.. అల్లు అర్జున్‌కు మాత్రం వాటికంటే కూడా పెద్ద విజయం ఒకటుంది. అదేంటని అనుకుంటున్నారా 'పుష్ప 2' విడుదల వేళ తన కుమారుడు అల్లు అయాన్ రాసిన లేఖ. అవును.. ఈ లేఖని ట్విట్టర్ ఎక్స్‌లో షేర్ చేసిన అల్లు అర్జున్ ఇదే తను సాధించిన అతి పెద్ద విజయమని ప్రకటించారు. అల్లు అయాన్ తన స్వ హస్తాలతో 'ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యు నాన్న' అంటూ ఓ లేఖను రాశారు. ఈ లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేసిన అల్లు అర్జున్ ఎమోషనల్ అవుతూ.. ఈ లెటర్ తన హృదయాన్ని హత్తుకున్నట్లుగా పేర్కొన్నారు. ఇంతకీ ఈ లెటర్‌లో ఏముందంటే.. "మీ సక్సెస్ పట్ల నాకు ఎంత గర్వంగా ఉందో చెప్పేందుకు ఈ లెటర్ రాస్తున్నా నాన్న.. ఈరోజు నాకు చాలా ప్రత్యేకం.. ఎందుకంటే ప్రపంచంలోనే ఒక గొప్ప నటుడి సినిమా రిలీజ్ అవుతోంది. నాకు మిక్స్‌డ్ ఎమోషనల్ ఫీలింగ్స్ ఉన్నాయి. పుష్ప 2 సినిమా మాత్రమే కాదు.. సినిమా పట్ల నీకున్న నిబద్ధతని తెలియజేస్తుంది. నా జీవితంలో ఎప్పటికీ నువ్వే హీరో నాన్న. నీకున్న కోట్లాది మంది అభిమానుల్లో నేను ఒకడిని" అంటూ అల్లు అయాన్ ప్రస్తావించాడు. చివరిగా పుష్ప అంటే ఫైర్ కాదు.. వైల్డ్ ఫైర్ అంటూ ఈ లెటర్‌లో పేర్కొన్నాడు. కొడుకు అల్లు అయాన్ చిన్న పిల్లాడు రాసిన లేఖ కాబట్టి ఏమైనా తప్పులు ఉంటే పెద్ద మనసుతో అర్థం చేసుకోండి అని అల్లు అర్జున్ పోస్ట్‌లో ప్రస్తావించాడు. ఈ లెటర్ చూసిన బన్ని అభిమానులు లైక్స్‌తో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. కాగా, ఈ లేఖలోనే కాదు.. ఇటీవల జరిగిన 'పుష్ప 2' ప్రీ రిలీజ్ వేడుకలోనూ, అల్లు అర్జున్ అటెండ్ అయిన 'అన్‌స్టాపబుల్ షో'లోనూ అల్లు అయాన్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. 'పుష్ప తగ్గేదేలే' అంటూ యాక్షన్ చేసి ఫ్యాన్స్‌ను అలరించాడు.

నేషనల్ అవార్డు విన్నర్, టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పుష్ప ది రూల్'. బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా రష్మిక మందన్నా కథానాయికగా నటించింది.

## పుష్ప 2తో ఆల్ ఇండియా హిస్టరీ కొట్టావు : రాంగోపాల్ వర్మ

ఇక తెలుగు ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ మూవీపై దిగ్గజ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. పుష్ప 2 ది రూల్ సినిమాతో ఆల్ ఇండియా ఇండస్ట్రీ హిట్ ఇచ్చినందుకు అల్లు అర్జున్‌తో పాటు చిత్ర బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు. అల్లు అర్జున్ ఈజ్ మెగా మెగా మెగా మెగా మెగా స్టార్ అంటూ ఆసక్తికర కామెంట్ చేశారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. పుష్ప 2 విడుదలకు ముందుకూడా మెగా కంటే అల్లు ఎన్నో రెట్లు మెగా అని, కేవలం గ్లోబల్ స్టార్ మాత్రమే కాదు, ప్లానెట్ స్టార్ అని వర్మ కితాబునిచ్చాడు.





Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com